## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వారా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 సంచిక:176 సోమవారం జనవరి 21, 2026 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## అది సిట్ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

- హరీశ్ రావు సిట్ విచారణపై కేటీఆర్ ఆగ్రహం
- అది సిట్ విచారణ కాదు, పిచ్చి విచారణ అని వ్యాఖ్య
- సింగరేణి టెండర్ల స్కాంలో సీఎం బావమరిది ద సూత్రధారి అని ఆరోపణ
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్

2లో



## తాటాకు చప్పుళ్లకు తాను భయపడం

- సిట్ విచారణకు వెళుతూ సీఎం రేవంత్ కు హరీశ్ రావు వార్నింగ్..
- న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందని వ్యాఖ్య
- చట్టపరంగానే పోరాడుతామన్న మాజీ మంత్రి

2లో

## ఆధారాలు బయటపెట్టండి..

### కేటీఆర్‌కు బల్మూరి వెంకట్ సవాల్

2లో



# తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం

- బీజేపీ చేతిలోనే దేశం సురక్షితం
- దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పనిచేస్తున్నాయన్న మోదీ
- జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పలు వ్యాఖ్యలు

,ఢిల్లీ

భారతీయ జనతా పార్టీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తు చేసుకున్నారు. తొలిసారి బంగాల్, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్ అంటూ చెప్పుకొచ్చారు. దిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు. అయితే బీజేపీలో సాధారణ కార్యకర్త కూడా పార్టీ జాతీయ అధ్యక్షుడు కాగలరని ప్రధాని మోదీ తెలిపారు. భారతీయ జనతా పార్టీ నిర్ణయాలు, ఎంపిక అన్నీ ప్రజాసామ్యయుతంగా ఉంటాయని చెప్పారు. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు

మిగతాది 2లో

## ఫ్రాన్స్ పై ట్రంప్ 200 శాతం సుంకం

- మెక్రాన్ వ్యక్తిగత సందేశాన్ని లీక్ చేసిన డొనాల్డ్
- మిత్రదేశంపై అమెరికా అధ్యక్షుడి ప్రతాపం
- గాజా శాంతి మండలిలో చేరలేదని ఆగ్రహం
- గ్రీన్‌లాండ్ విషయంలో వెటకారంపై మండిపాటు
- ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు షాక్ ఇచ్చిన ట్రంప్

,అమెరికా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫ్రాన్స్ దేశ ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టేలా హెచ్చరికలు జారీ చేశారు. ఫ్రాన్స్ నుంచి అమెరికాకు వచ్చే వైన్, షాంపైన్‌లపై ఏకంగా 200 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించారు. గాజా విషయంలో తాను ఏర్పాటు చేసిన కూటమిలో చేరడానికి ఫ్రాన్స్ నిరాకరించడం, గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికాను ఎగతాళి చేయడమే ఈ ఆగ్రహానికి కారణం. అంతేకాదు, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తనకు పంపిన ఒక 'వ్యక్తిగత సందేశాన్ని' ట్రంప్ బహిర్గతం చేయడం దౌత్య వర్గాల్లో కలకలం రేపుతోంది.



2లో

అసలు గొడవ ఎక్కడ మొదలైంది?
ట్రంప్ ఆగ్రహానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. యుద్ధంతో దెబ్బతిన్న గాజా పునర్నిర్మాణం కోసం ట్రంప్ 'బోర్డ్ ఆఫ్ పీస్' అనే కూటమిని ప్రతిపాదించారు.

## దావోస్‌లో సీఎం చంద్రబాబు బిజీబిజీ..

యూఏఈ మంత్రితో కీలక భేటీ




- దావోస్ పర్యటనలో బిజీగా ఉన్న సీఎం చంద్రబాబు
- యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రితో సమావేశం
- ఆహారం, లాజిస్టిక్స్, ఇంధన రంగాలపై కీలక చర్చలు
- వరుస భేటీలతో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం
- ఐదు రోజుల పాటు కొనసాగనున్న దావోస్ సదస్సు

## నేల విషతుల్యమవుతోంది

### : సీపీఐ నారాయణ



- సేంద్రియ వ్యవసాయంపై సదస్సులో పాల్గొన్న నారాయణ, చిన్న జీయర్ స్వామి
- ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు మళ్లాలన్న నారాయణ
- అత్యాశ వల్ల ప్రకృతి నాశనం అవుతోందన్న జీయర్ స్వామి

# దగ్గరపడుతున్న గడువు

## మావోయిస్టులపై ఒత్తిడి పెంచుతున్న సాయుధ బలగాలు

- వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసే దిశగా కేంద్రం కీలక అడుగు
- తెలంగాణ-ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో విస్తరించిన కీకారణ్యంపై భద్రతా బలగాల పాగా
- ములుగు జిల్లాలో ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ ఏర్పాటు

,ఛత్తీస్గఢ్

మర్చి నాటికి వామపక్ష తీవ్రవాదాన్ని లేకుండా చేస్తామని చెబుతున్న కేంద్రం ఆ దిశలో మరో కీలక అడుగు ముందుకు వేసింది. మావోయిస్టులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ - ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో విస్తరించిన కీకారణ్యంపై భద్రతా యంత్రాంగం పాగా వేసింది. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పామునూరు గుట్టపై ఎఫ్వోబీ (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్)ని ఏర్పాటు చేసింది. కేంద్ర సాయుధ బలగాలతో కూడిన యూనిట్ను మంగళవారం అధికారికంగా ప్రారంభించేందుకు సర్వం సిద్ధమైంది. కర్రెగుట్టపై తొలి భద్రతా క్యాంపు : ఎత్తయిన కొండలతో క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులున్న కర్రెగుట్టలపై తొలి క్యాంపును ఏర్పాటు చేశారు. ఛత్తీస్గఢ్లోని అబూజ్మడ్తో పాటు తెలంగాణలోని ఈ గుట్టలను మావోయిస్టు అగ్రనేతలు, దళాలు స్థావరంగా చేసుకుని కొన్ని సంవత్సరాలుగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఏర్పాటు చేయనున్న క్యాంపు కీలకం కానుందని కేంద్రం భావిస్తోంది. ములుగు జిల్లాలోని వాజేడు మండలం మురుమూరులో ఇప్పటికే ఓ ఎఫ్వోబీని నిర్వహిస్తున్నారు. రాష్ట్రానికి ఆనుకొని ఉన్న ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో ఇప్పటికే నంబి, గల్గం, గుంజపర్తి, తడపల, పూజారికాంకేర్ ప్రాంతాల్లో బేస్ క్యాంపులు



మిగతాది 2లో

# శబరిమల గుడి మూసివేత





2లో..

- రాజు చేతికి ఆలయ తాళాలు
- మళ్లీ ఎప్పుడు తెరుస్తారంటే?
- ముగిసిన అయ్యప్ప దర్శనం
- శబరిమల ఆలయం మూసివేత

కేరళ

కేరళలోని శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో రెండు నెలలకు పైగా కొనసాగిన మండల మకరవిలక్కు తీర్థయాత్ర సీజన్ మంగళవారం ఉదయం ముగిసింది. ఉదయం 6.45 గంటలకు ఆలయ ద్వారాలను అధికారికంగా మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) అధికారులు ప్రకటించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి పునర్తం నాళ్ నారాయణ వర్మ అయ్యప్ప దర్శనం పూర్తిచేసుకున్న అనంతరం ఆలయాన్ని మూసివేయడం సంప్రదాయంగా జరుగుతోంది.మంగళవారం ఉదయం 5 గంటలకు ఆలయంలో నిత్యకర్మలు ప్రారంభమయ్యాయి. సంప్రదాయం ప్రకారం తూర్పు మండపంలో గణపతి హోమం నిర్వహించారు. అనంతరం పవిత్ర త్రివాభరణం తిరుగు ప్రయాణం ప్రారంభమైంది. 30 మంది సభ్యులతో కూడిన బృందం,

# అది సిట్ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్ రావును సిట్ విచారించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇది సిట్ విచారణ కాదని, పిచ్చి విచారణ అని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. న్యాయం కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకైనా వెళతామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతోందని ఆరోపించారు. సింగరేణి టెండర్ల కుంభకోణంలో అసలు సూత్రధారి ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డేనని సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# దావోస్‌లో సీఎం చంద్రబాబు బిజీబిజీ..

## యూఏఈ మంత్రితో కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు చురుగ్గా పాల్గొంటున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆయన వివిధ దేశాల మంత్రులు, పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలతో బిజీగా గడుపుతున్నారు.ఈరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆహారం, మల్టీ మోడల్ లాజిస్టిక్స్, ఇంధనం, ఓడరేవులు, రిటైల్ వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించినట్లు ముఖ్యమంత్రి స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో సమావేశానికి సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు.ఆదివారం రాత్రి గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక బృందంతో దావోస్‌కు బయలుదేరిన చంద్రబాబుకు యూరప్‌లోని ప్రవాస తెలుగు వారు, స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి ఘన స్వాగతం పలికారు. ఐదు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో భాగంగా చంద్రబాబు మరిన్ని సమావేశాల్లో పాల్గొని, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనున్నారు.

# తాటాకు చప్పుళ్లకు తాను భయపడం

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటీసులకు, కేసులకు తాను భయపడబోనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు స్పష్టం చేశారు. సిట్ నోటీసుల మేరకు విచారణకు హాజరయ్యేందుకు వెళుతూ తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ.. తాటాకు చప్పుళ్లకు తాను భయపడనని, రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందని చెబుతూ.. కేసులపై చట్టపరంగానే పోరాడి తేల్చుకుంటామని స్పష్టం చేశారు.కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో మరోమారు విచారణకు రావాలంటూ హరీశ్ రావుకు సోమవారం సిట్ నోటీసులు జారీ చేసింది. దీంతో మంగళవారం ఉదయం హరీశ్ రావు సిట్ విచారణకు హాజరయ్యేందుకు ఎస్పీ ఆఫీసుకు వెళ్లారు. అంతకుముందు తెలంగాణ భవన్ కు వచ్చిన హరీశ్ రావుకు మద్దతుగా కార్యకర్తలు, పార్టీ నేతలు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఎస్పీ కార్యాలయానికి బయలుదేరిన హరీశ్ రావు కారు వెంబడి పార్టీ నేతలు కూడా వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది.

# దగ్గరపడుతున్న గడువు

మొదటి పేజీరువాయి

గుంజపర్తి, తడపల, పూజారికాంకేర్ ప్రాంతాల్లో బేస్ క్యాంపులు కొనసాగుతున్నాయి.ఖాళీ అవుతున్న దండకారణ్యం : ఆపరేషన్ కగార్తో మావోయిస్టులపై గురిపెట్టిన కేంద్ర బలగాలు దూకుడును పెంచి లొంగుబాట్లను ప్రోత్సహిస్తూనే వేట కొనసాగిస్తున్నాయి. తాజాగా కర్రెగుట్టలతో మిళితమై ఉన్న ఛత్తీస్గఢ్లోని నేషనల్ పార్కు ఏరియాలో తాజాగా జరిగిన ఎన్కౌంటర్లలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇప్పటికే ఛత్తీస్గఢ్తో పాటు తెలంగాణకు చెందిన జేఎండబ్ల్యూపీ (జయశంకర్, ములుగు, వరంగల్, పెద్దపల్లి), బికే- ఏఎస్ఆర్ (భద్రాద్రి - అల్లూరిసీతారామరాజు), డివిజన్ కమిటీలకు చెందిన కీలక మావోయిస్టులు, రాష్ట్ర కమిటీ సభ్యులు లొంగిపోయారు. పీఎల్జీఏ కీలక నేత హిడ్మా ఎన్కౌంటర్లో బలైన విషయం తెలిసిందే. కొద్దికొద్దిగా ఖాళీ అవుతున్న దండకారణ్యాన్ని త్వరలోనే నక్సల్ విముక్తి ప్రాంతంగా ప్రకటించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు సమాచారం.9 కిలోమీటర్ల రహదారి : కీకారణ్యంలోని పామునూరు గుట్టపై ఏర్పాటు చేసిన ఎఫోవ్బీకి ప్రభుత్వం రోడ్డు మార్గాన్ని కల్పించింది. వాజేడు మండలం మురుమూరు గుట్ట నుంచి పామునూరు వరకు దాదాపు 9 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతంలో రోడ్డు నిర్మించారు. నెల రోజులకుపైగా శ్రమించిన అధికారులు అటవీశాఖ సమన్వయంతో అవసరమైన ప్రాంతాల్లో పనులను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. పామునూరు ఎఫోవ్బీరి సామగ్రి, నిత్యావసరాలు సమకూర్చేందుకు ఈ రోడ్డు ఉపయోగపడనుంది.

# ఫ్రాన్స్ పై ట్రంప్ 200 శాతం సుంకం

మొదటిపేజీ తరువాయి

ఇందులో చేరాలని ఫ్రాన్స్‌ను ఆహ్వానించారు. కానీ ఈ బోర్డు నిబంధనలు గాజాకు మాత్రమే పరిమితం కాలేదని, దీని వెనుక వేరే ఉద్దేశాలు ఉన్నాయని భావించిన ఫ్రాన్స్, ఆ ఆహ్వానాన్ని తిరస్కరించింది. డెన్మార్క్‌కు చెందిన గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేయాలని ట్రంప్ గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఆర్కిటిక్ ప్రాంతంలో రష్యా ముప్పును అడ్డుకోవడానికే ఈ నిర్ణయమని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ సమర్థించుకున్నారు. దీన్ని ఫ్రాన్స్ వెటకారం చేసింది. "భవిష్యత్తులో అగ్నిప్రమాదం జరుగుతుందని భయపడి, ఇప్పుడే ఇంటిని తగలబెట్టుకున్నట్లు ఉంది అమెరికా తీరు" అంటూ ఫ్రాన్స్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా పేర్కొంది.

**ట్రంప్ 200 శాతం వార్నింగ్**

ఫ్రాన్స్ తీరుపై ట్రంప్ 'ట్రూత్ సోషల్' వేదికగా విరుచుకుపడ్డారు. "ఫ్రాన్స్ నా మాట వినడం లేదు. అందుకే ఆ దేశ వైన్, షాంపైన్‌లపై 200 శాతం టారిఫ్ విధిస్తాను. అప్పుడు మెక్రాన్ కచ్చితంగా దారికి వస్తారు. నా బోర్డ్ ఆఫ్ పీస్‌లో చేరతారు. వాళ్లు చేరకపోయినా నాకేం నష్టం లేదు. కానీ పన్నులు మాత్రం కట్టాల్సిందే" అని ట్రంప్ ఘాటుగా హెచ్చరించారు.

**మెక్రాన్ పర్సనల్ మెసేజ్ లీక్**

దౌత్య మర్యాదలను పక్కనపెట్టి ట్రంప్ మరో పని చేశారు. మెక్రాన్ తనకు పంపిన ప్రైవేట్ మెసేజ్ స్క్రీన్ షాట్‌ను సోషల్ మీడియాలో పెట్టారు. ఆ మెసేజ్‌లో ఏముందంటే, "ట్రంప్ ఇరాన్, సిరియా విషయాల్లో మన ఇద్దరిదీ ఒకటే మాట. మనం ఏకాభిప్రాయంతో ఉన్నాం. కానీ గ్రీన్‌లాండ్ విషయంలో మీరు ఏం చేస్తున్నారో నాకు అస్సలు అర్థం కావడం లేదు. మనం దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్లో కలుద్దాం. జీ-7 దేశాల నేతలతో సమావేశం పెడతాను. ఉక్రెయిన్, డెన్మార్క్, సిరియా, రష్యా ప్రతినిధులను కూడా పిలుద్దాం. గురువారం రాత్రి మనం డిన్నర్ చేద్దాం. అక్కడ గ్రీన్‌లాండ్ విషయం మాట్లాడదాం" అని మెక్రాన్ రాశారు. ఈ వ్యక్తిగత సంభాషణను ట్రంప్ లీక్ చేసి పారిస్‌కు షాక్ ఇచ్చారు.

**'అగ్నిప్రమాదం - షార్క్ ఎటాక్'**

గ్రీన్‌లాండ్ విషయంలో ఫ్రాన్స్ చేసిన ఎగతాళి మామూలుగా లేదు. అమెరికా ట్రెజరీ సెక్రటరీ వాదనను తిప్పికొడుతూ ఫ్రాన్స్ వరుస ట్వీట్లు చేసింది. "ఏదో ఒక రోజు షార్క్ దాడి చేస్తుందని భయపడి, ఇప్పుడే లైఫ్ గార్డ్‌ను తినేస్తారా? ఏదో ఒక రోజు యాక్సిడెంట్ అవుతుందని భయపడి, ఇప్పుడే కారును గుద్దేస్తారా?" అంటూ అమెరికాను ఆటపట్టించింది. ఇది ట్రంప్ ఇగోను దెబ్బతీసింది.

**ఫ్రాన్స్ ఏమంటోంది?**

ట్రంప్ 200 శాతం పన్నుల హెచ్చరికపై ఫ్రాన్స్ అధ్యక్ష భవనం స్పందించింది. "ట్రంప్ బెదిరింపులు ఆమోదయోగ్యం కాదు. విదేశాంగ విధానాన్ని మార్చడానికి ఇలా పన్నుల పేరుతో భయపెట్టడం సరికాదు. ఇలాంటి చర్యలు నిరుపయోగం. మేం గాజా బోర్డులో చేరే ప్రసక్తే లేదు" అని ఫ్రాన్స్ తేల్చిచెప్పింది. ఇప్పటికే ఐరోపా దేశాలపై 10 శాతం పన్నులు వేసిన ట్రంప్, ఇప్పుడు ఫ్రాన్స్‌పై ఏకంగా 200 శాతం పన్నుల అస్త్రాన్ని ప్రయోగించారు.

# శబరిమల గుడి మూసివేత



మొదటిపేజీ తరువాయి

పెరియస్వామి మరుతువన శివంకుట్టి నేతృత్వంలో పవిత్ర ఆభరణాలను అదే మార్గంలో పందలం శ్రీంబిక్కల్ ప్యాలెస్‌కు తీసుకెళ్తోంది. ఈ బృందం జనవరి 23న పందలం చేరుకుంటుందని టీడీబీ అధికారులు తెలిపారు.ఆలయంలో ప్రధాన పూజారి (మేల్శాంతి) ఈడీ ప్రసాద్ నంబూతిరి స్వామి అయ్యప్ప విగ్రహానికి విభూతి అభిషేకం నిర్వహించారు. విగ్రహాన్ని రుద్రాక్ష మాలతో అలంకరించి, యోగ దండాన్ని చేతిలో ఉంచారు. అనంతరం పవిత్ర హరివరాసనం గానం అనంతరం దీపాలను ఆర్పి గర్భగుడిని మూసివేశారు. సంప్రదాయ ప్రకారం ఆలయ తాళపు చెవులను పందలం రాజకుటుంబ ప్రతినిధికి అప్పగించారు. తర్వాత ఆయన పవిత్ర 18 మెట్లు దిగి, సంప్రదాయ ఆచారాలు పూర్తి చేసి, శబరిమల పరిపాలనా అధికారి ఎస్. శ్రీనివాసన్‌కు తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్వం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓజీ బిజు, మేల్శాంతి పాల్గొన్నారు. నెలవారీ పూజల ఖర్చుల కోసం ఉంచే డబ్బుల సంచిని కూడా సంప్రదాయం ప్రకారం అప్పగించినట్లు టీడీబీ అధికారులు వెల్లడించారు.ఈ సీజన్‌లో దేశవిదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. భక్తులు, పోలీసు శాఖ, వివిధ ప్రభుత్వ విభాగాల సహకారంతో తీర్థయాత్ర సజావుగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగిసిందని టీడీబీ స్పష్టం చేసింది. భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు సమర్థంగా నిర్వహించడంతో భక్తులకు పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు తెలిపారు.మండల మకరవిలక్కు సీజన్ ముగియడంతో ఇప్పుడు ఆలయం తాత్కాలికంగా మూతపడింది. అయితే, ఫిబ్రవరి 2026లో జరిగే నెలవారీ పూజల కోసం ఆలయాన్ని మళ్లీ తెరవనున్నారు. టీడీబీ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, కుంభం మాసపు నెలవారీ పూజలు ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభమై, ఫిబ్రవరి 17వ తేదీ రాత్రి 10 గంటలకు ముగుస్తాయి. ఈ సమయంలో కూడా భక్తులు స్వామిని దర్శించుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. దర్శన టోకెన్లు, ఆన్‌లైన్ బుకింగ్, భద్రతా ఏర్పాట్లు గతంలో మాదిరిగానే కొనసాగుతాయని చెప్పారు.మరోవైపు, శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసుపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసు విచారణలో భాగంగా మంగళవారం మూడు రాష్ట్రాల్లోని 21 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేరళ, కర్ణాటక, తమిళనాడులలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్‌కోర్ దేవస్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్‌లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర

# నేల విషతుల్యమవుతోంది

మొదటిపేజీ తరువాయి

నేలకొండపల్లిలోని సిద్ధార్థ యోగ విద్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువులు, పురుగుల మందుల అధిక వినియోగంతో నేల విషతుల్యమవుతోందని, దీని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలాగే ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.దేశంలో అత్యంత సారవంతమైన భూములు ఉన్నప్పటికీ యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాల్సి వస్తోందని నారాయణ అన్నారు. విత్తనాలు, ఎరువుల కంపెనీలు కార్పొరేట్‌ల చేతుల్లో ఉండటంతో లాభాలు బడా కంపెనీలకే చేరుతున్నాయని విమర్శించారు. చివరి ఊపిరి వరకు కమ్యూనిస్టు పార్టీలోనే పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ సదస్సులో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి కూడా పాల్గొని ప్రసంగించారు. భూమి పవిత్రతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అత్యాశ వల్ల ప్రకృతి సమూల నాశనం అవుతోందని హెచ్చరించారు. హైబ్రిడ్ సాగు, పశుపోషణ వల్ల రోగాలు పెరుగుతున్నాయని, నేటి ఆహారం ఎక్కువగా కలుషితమైందని తెలిపారు. ప్రకృతి బాగుంటేనే మనిషి జీవించగలడని, భూమికీ ప్రాణం ఉందని, దానికి కూడా విరామం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం

మొదటిపేజీ తరువాయి

ఎంపిక అన్నీ ప్రజాసామ్యయుతంగా ఉంటాయని చెప్పారు. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయన్నారు. కార్యకర్త కేంద్రంగా పార్టీ సిద్ధాంతాలు ఉంటాయని తెలిపారు. బీజేపీ కార్యకర్త అని అనిపించుకోవడమే తన గర్వకారణంగా ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు.గతంలో ఎల్కే అద్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించామని మోదీ గుర్తు చేసుకున్నారు. అందరి కృషితోనే వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగిందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉందని తెలిపారు. బీజేపీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు మోదీ తెలిపారు."బీజేపీలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. పార్టీ కోసం కృషి చేయాలి. కొత్తగా వస్తున్న మార్పులను పార్టీ అందిపుచ్చుకోవాలి, అనుసరించాలి. రేడియో నుంచి ఏఐ పరిజ్ఞానం వరకు అన్నింటినీ ఉపయోగించుకోవాలి. పార్టీ బాధ్యతలను జీవనశైలిగా భావించాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారుతాయి, లక్ష్యం మారదు. నాయకత్వం మారినా మన గమ్యం మారొద్దు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి" అంటూ మోదీ పిలుపునిచ్చారు.గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని ప్రధాని మోదీ తెలిపారు. గతంలో గెలవని రాష్ట్రాల్లోనూ ఈ 12 పన్నెండేళ్లలో గెలిచి చూపించామని అన్నారు. తొలిసారి బంగాల్, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళలో కూడా బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని మోదీ అన్నారు. దేశంలో ఒక్కో పార్టీది ఒక్కో విధానమని, కాంగ్రెస్ పార్టీది కుటుంబ మోడల్ అంటూ విమర్శించారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్ అంటూ చెప్పుకొచ్చారు.ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా తాను అభివర్ణించిన బీజేపీకి అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు నితిన్ నబీన్‌కు అభినందనలు తెలిపారు మోదీ. ఆయన బాధ్యత కేవలం బీజేపీని నిర్వహించడంతోనే ముగిసిపోదని అన్నారు. "పార్టీ విషయానికి వస్తే, నితిన్ బాస్, నేను ఒక పార్టీ కార్యకర్తను. ఇప్పుడు గౌరవనీయులైన నితిన్ నబీన్ జీ మనందరికీ అధ్యక్షుడు. ఆయన బాధ్యత కేవలం బీజేపీని నిర్వహించడం మాత్రమే కాదు, ఎన్డీఏ మిత్రపక్షాలన్నింటి మధ్య సమన్వయం ఉండేలా చూడటం కూడా" అని ప్రధానమంత్రి అన్నారు.రాబోయే దశాబ్దాల ప్రాముఖ్యాన్ని నొక్కి చెబుతూ, ప్రధాని మోదీ, "రాబోయే 25 సంవత్సరాలు చాలా ముఖ్యమైనవి. ఈ కాలంలోనే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాల్సి ఉంది. అది జరగడం ఖాయం" అని అన్నారు. నితిన్ పార్టీ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. నితిన్ నబీన్లో ఉన్న యువశక్తి, అనుభవం పార్టీకి పనికొస్తుందని చెప్పారు. 45 ఏళ్ల నబిన్ ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాలలో పెద్ద మార్పులను చూసిన తరానికి చెందినవారని తెలిపారు.

# ఆధారాలు బయటపెట్టండి..

## కేటీఆర్‌కు బల్మూరి వెంకట్ సవాల్



హైదరాబాద్, జనవరి 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కోసం హరీశ్ రావు అవయవాలు దానం చేసినట్లు.. బామ్మర్ది పోయి బావను పరామర్శిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అత్యధికంగా కేసులు పెట్టి తనను ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. 'గాంధీ భవన్ లోపలికి వచ్చి అర్ధరాత్రి నన్ను అరెస్ట్ చేశారు. నా కుటుంబ సభ్యులు సహా మా వాచ్‌మెన్ ఫోన్ కూడా ట్యాప్ చేశారు. రేవంత్ రెడ్డిపై డ్రోన్ కేసు పెట్టి 14 రోజులు జైల్లో పెట్టలేదా? గత ప్రభుత్వంలో ఎథికల్ హ్యాకర్‌ను ట్రైనింగ్ కోసం బయటి దేశాలకు పంపారా? లేదా.? నేను ఎక్కడికైనా వచ్చి ప్రమాణం చేస్తా, మీరూ వచ్చి ప్రమాణం చేస్తారా?' అని ఎమ్మెల్సీ వెంకట్ సవాల్ విసిరారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన ఆరోపణలకు బల్మూరి కౌంటర్ ఇస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తంలో స్కామ్‌లే అని కేటీఆర్ అంటున్నారని.. ఆధారాలుంటే బయటపెట్టాలని ఛాలెంజ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబ గూడుపుటానీలో కవిత భాగస్వామి అని.. అందుకే ఆమెను బయటకు పంపారన్నారు. కేటీఆర్ పదే పదే సృజన్ రెడ్డి అని ఆరోపణలు చేస్తున్నారని..

ఆయన చెప్తున్న సృజన్ రెడ్డి.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అల్లుడేనని బల్మూరి వివరించారు.ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి వెంకట్ మాట్లాడుతూ.. చక్రధర్ గౌడ్ వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టేసిందని.. ఫోన్ ట్యాపింగ్ కేసుకు దానికి సంబంధం లేదన్నారు. ఏ విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. 'లోపల జరుగుతున్న విచారణ మీకు ఎలా తెలుసు? మీకు ఎవరైనా కోవర్టులు ఉన్నారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ బల్మూరి.

# ఘనంగా కన్యక పరమేశ్వరి అమ్మవారి హోమం

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:**



అమనగల్ పట్టణంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఆలయంలో కుంకుమార్చన మరియు హోమం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు శివానంద స్వామి. హోమ కార్యక్రమం దినేష్ పూజారిచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు వీరబ్రహ్మ రామ్మోహన్.ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్ వైస్ చైర్మన్ బి. పాండయ్య. డాక్టర్ వాసు బి నరసింహ. అర్థం లక్ష్మయ్య .మంచుకొండ విష్ణువర్ధన్. దొం తూసత్యం జూలూరి నరసింహ. కోట్ర మల్లేష్. తేజ వర్ధన్.సామల కృష్ణ. నటరాజ్ బి యాదయ్య. గార్లపాటి రాములు. పెండ్యాల నాగరాజ్. బిక్కుమాండ్ల శ్యాంసుందర్.తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల మారుతున్న మారనిపేదవాడి బతుకులు,ఇందిరమ్మ ఇళ్లకోసం పడిగాపులు

## మేకల రాజ ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు



**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**

కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన హామీలో భాగంగా,,మధిర మున్సిపాలిటీలో ఉన్నటువంటి అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి అదేవిధంగా, గ్రామాలలో ఉన్నటువంటి అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, మేకల రాజా కోరడం జరిగింది.. ప్రభుత్వాలు మారుతున్న పేదవాడికి ఇల్లు కరువైపోయింది, ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు జీవనం సాగించాల్సి వస్తుంది. ఇప్పటికైనా హామీలో భాగంగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు కోసం ఎంతోమంది వేచి చూస్తున్నారని మేకల రాజా కోరడం జరిగింది.

మేకల రాజా ఎంఆర్పిఎస్ మధిర మండల అధ్యక్షులు

# 1000 హెల్మెట్లను అందజేస్తా చేవెళ్ళ ఎమ్మెల్యే "కాలే యాదయ్య".





- ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో
- ప్రజలకు అవగాహన సదస్సు...

**చేవెళ్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 20**

మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని జెపిఎల్ కన్వెన్షన్ హాల్ లో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన "అరైవ్, అలైవ్ భాగంగా" ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ "పట్నం మహేందర్ రెడ్డి", చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" మరియు చేవెళ్ల డిజిపి "యోగేష్ గౌతమ్ (ఐ పి ఎస్)"

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

మన ప్రాణాలను మనమే కాపాడుకోవాలని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్క వాహనదారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టానికి విరుద్ధంగా వెళితే చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 23న ఇన్నోవేషన్ పంచాయత్,

## తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సి.ఈ.ఓ. మెరాజ్ ఫహీం,




**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 20, 2026:**

తెలంగాణ రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఈ నెల 23న కరీంనగర్ లో ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సి.ఈ.ఓ. మెరాజ్ ఫహీం ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ఉద్దేశించి ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు కరీంనగర్ పట్టణంలోని ఐ.టి. టవర్ లో నిర్వహించడం జరుగుతుందని, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, భూపాలపల్లి, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ఈ కార్యక్రమం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఆవిష్కర్తలకు, వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి ఈ వేదిక రూపొందించడం జరిగిందని, తమ ఆలోచన, ఆవిష్కరణ / పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలు ఉన్న ఏ వ్యక్తికైనా, రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణుల నుండి వ్యక్తిగత, మార్గదర్శకత్వం, సలహాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలకు వనరులు సమానంగా అందుబాటులో ఉండేలా, తక్షణ, స్పష్టమైన సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. నిపుణులతో నేరుగా చర్చించి, వ్యాపారం / సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే పరిష్కరించడానికి మార్గదర్శకత్వం, ఆలోచన ధ్రువీకరణ, నమూనా అభివృద్ధి, వ్యాపారాన్ని విస్తరించే ప్రక్రియపై సలహాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ఇంక్యుబేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్లను సులభతరం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు కార్యక్రమంలో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ,

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 20, 2026:**



మంచిర్యాల జిల్లాలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురుకుల విద్య సంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతులను మంచిర్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకుల విద్యా సంస్థలలో 5వ తరగతి నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం వరకు ప్రవేశాల కొరకు మైనారిటీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు ఆన్ లైన్ లో "స్త్రఎతీవఅర్వశ్రీఖఅస్త్రుఖు.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు పొందవచ్చని, వివరాల కొరకు కంట్రోల్ రూమ్ నం.7331170790 లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని మైనారిటీ విద్యార్థులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ఎండి. తాహేరుద్దీన్, అకాడమీ సమన్వయకర్త రిజ్వాన్, మంచిర్యాల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ మందపెల్లి సంధ్య, చెన్నూర్ పాఠశాల ప్రిన్సిపల్ గోపి, కళాశాల ప్రిన్సిపల్ సమ్మయ్య, బెల్లంపల్లి ప్రిన్సిపల్ నీలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి,

## తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 20, 2026:**





మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి, మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుము దిని,మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మన చరిత్ర మనకు తెలిసే విధంగా విద్యార్థుల విహారయాత్ర





**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 20)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు హైదరాబాద్ నగరంతో పాటుగా పలు చారిత్రక కట్టడాలను సందర్శించారు. ఉపాధ్యాయులు వారికి చారిత్రక కట్టడాలను చూపించి వాటి చరిత్రను వివరించారు.పిల్లల మేధస్సు పెంచడానికి విహారయాత్రకు తీసుకువెళ్లి హైదరాబాదు తో పాటుగా వరంగల్ లోని చారిత్రిక కట్టడాలను విద్యార్థులకు చూపెట్టి వాటి గురించి వివరించారు.విద్యార్థులకు చారిత్రక కట్టడాలను తెలపడానికి విజ్ఞానాన్ని పెంచడానికి రాజన్నపేట సర్పంచ్,ఉప సర్పంచ్ లు రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని వారిని వారి సొంత ఖర్చులతో విజ్ఞాన యాత్రకు పంపించి చారిత్రక కట్టడాల గురించి తెలిసే విధంగా చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించినారు.

విహారయాత్రకు సహకరించిన రాజన్నపేట సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి ఉపసర్పంచ్ ఉడుగుల యాదగిరికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ఎన్నో చేయాలని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి జ్ఞానం కలిగే విధంగా చారిత్రక కట్టడాల గురించి చరిత్రను తెలిసే విధంగా అన్ని కార్యక్రమాలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు సర్పంచ్ ఉప సర్పంచ్ లను కోరారు.

# బిజెపి మండల స్థాయి బూత్ వర్క్ షాప్

- కార్యకర్తల అంకితభావమే పార్టీకి శ్రీరామరక్ష
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



బిజెపి కార్యకర్తల పార్టీ అని, కార్యకర్తల అంకిత భావమే పార్టీకి శ్రీరామరక్ష అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రోజున చొప్పదండి బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి మండల స్థాయి బూత్ వర్క్ షాప్ కార్యక్రమంలో సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 39,945 పోలింగ్ బూత్ కమిటీలు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రజా సమస్యలపై బూత్ స్థాయిలో పోరాటాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. పక్షం రోజుల్లో రాబోయే మున్సిపల్ ఎన్నికలతో పాటు, త్వరలో జరగనున్న మండల జిల్లా పరిషత్ ఎన్నికలే లక్ష్యంగా బూత్ కమిటీలు పనిచేయాలని, విజ్ఞప్తి చేసిన ఆయన 2028లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ నాయకుడు ముఖ్యమంత్రిగా కాబోతున్నాడని జోస్యం చెప్పారు. పాకిస్తాన్ సమస్యను ఆపరేషన్ సింధూర్ బాలాకోట్ సర్జికల్ స్ట్రైక్ లతో పరిష్కారం దిశగా అడుగులేసిన భారత్, ఆర్టికల్ 370 రద్దు, రామ మందిర నిర్మాణం, ప్రపంచ స్థాయి రైల్వే రోడ్డు నెట్వర్క్, ఉచిత కరోనా వ్యాక్సిన్ ఉచిత బియ్యం, నూతన ఉపాధి చట్టంతో పేదలకు అధికంగా పని దినాలు నోట్ల రద్దుతో దొంగ నోట్ల సమస్యకు పరిష్కారం సహా అనేక కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, తాజా మాజీ ఎంపిటిసిలు గొల్ల గట్టయ్య తోట కోటేష్ పటేల్, చిట్యాల పెళ్లి ఉపసర్పంచ్ బాలు, విలాసాగరం అంజయ్య, బైరగోని కిట్టు గౌడ్, కుక్కల అంజయ్య ,దామెర మధుసూదన్ రెడ్డి, కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, పురం శెట్టి సతీష్, తాళ్లపల్లి రవి, రాపల్లి శ్రీనివాస్, ముదిగంటి దుశాంత్ రెడ్డి, చాతర్ల శ్రీనివాస్, సాదుల రమేష్, దయ్యాల శేఖర్ పాలోజి వెంకటరమణ గుండె వెంకటేష్, గాండ్ల వేణు సింగసాని కనకయ్య, ఊకంటి రాజకుమార్ రెడ్డి, సముద్రాల శంకర్, బద్దెనపల్లి లచ్చయ్య, తమ్ముడి రాజు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ, గ్రామ ఐక్యతకు నిదర్శనం ఖైర్ దాటవా గ్రామము

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జనవరి 20**



ఆ గ్రామం వెలిసి దాదాపు 80 సంవత్సరాలు అవుతుంది. ఆ గ్రామంలో దాదాపు 115 కుటుంబాలు ,దాదాపు 600 జనాభా కలిగిన గిరిజన గ్రామం, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి ఔషధ మొక్కలు, ప్రతి సీజన్లో లభించే పండ్ల చెట్లు, ఇంటి ఇంటికి ఒక్క చెట్టు లేదా రెండు చెట్లు, గ్రామ ఆర్థిక అభివృద్ధి జరగాలని కిసాన్ మిత్ర ,రైతు మిత్ర, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, తదితర సంఘాలతో సమన్వయం చేసుకుంటూ , అన్ని గిరిజన కట్టుబాట్లతో, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ, ముఖ్యంగా గ్రామంలో ప్రకృతి సహజంగా దొరికే ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రము ప్రస్తుత కలెక్టర్ న రాజశ్రీ ష ప్రోత్సాహంతో ముందుకు సాగుతూ, ఈనెల 26 జెండా వందనం రోజున భారతదేశ రాష్ట్రపతి ఆహ్వానంతో ,దేశ రాజధాని అయిన న్యూఢిల్లీ వెళ్లడం జరుగుతున్న క్రమంలో, ప్రస్తుతం ఆ గ్రామం పై వాట్సాప్ లో వివిధ పత్రికలలో వివిధ కథనాలు రావడం, గ్రామానికి ప్రత్యేక గుర్తింపు రావడం వల్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే అదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం లోని, ఖైర్ దాటావా గ్రామము వెలసి 80 సంవత్సరాలు అవుతుంది. ఈ గ్రామము సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణతో పాటు, పటేల్ వ్యవస్థా పటిష్టంగా ఉండి, ఐక్యమత్యానికి మారుపేరుగా విలసిల్లుతుంది. ఈ గ్రామము చుట్టుపక్కల గిరిజన గ్రామాల అభివృద్ధి కి సూచనలు, పలు సమస్యల పరిష్కారం కోసం రాయి సెంటర్ ఏర్పాటు చేసుకొని ,అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. ఈ గ్రామంలోని యువతి యువకులు, విద్యా విద్యారంగంలో ఎస్ ఎస్ ఎస్సి, ఇంటర్, డిగ్రీ వరకు చదువుకొని విద్యావంతులుగా ఉన్నారు. ఈ గ్రామం నుండి ప్రభుత్వ ,ప్రైవేటు ఉద్యోగులుగా పలువురు పనిచేస్తున్నారు. ప్రస్తుతం విద్యా రంగంలో చదువుతున్న యువకులు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమై శిక్షణ పొందుతున్నారు. ఈ గ్రామంలో నాగోబా దేవాలయము, హనుమాన్ మందిరము, సరస్వతి మందిరము, కులాలవారీగా వెలిసిన పలు దేవాలయాలు కలవు. ఈ గ్రామము కుల, మతాలకు పట్టింపులు లేకుండా , మత సామరస్యానికి, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ, కట్టుబాట్లు, ఐక్యత కు మారుపేరుగా గ్రామం విలసిల్లుతుంది. ఈ గ్రామానికి గ్రామపటేలుగా మడావి నారింజ పటేల్, సార్ మేడి మడావి తుకారం, దేవారి మడావి జంగు, తదితరులు సంస్కృతి పరిరక్షణ కోసం, ఐక్యత కోసం, అందరి ఏకాభిప్రాయంతో కృషి చేస్తూ ఉంటారు. ఈ గ్రామం మొత్తము వర్షాధారం పైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్న క్రమంలో, గ్రామ భూములకు అనుకొని గుండాల వాగు ఉన్నది .ఆ గుండాల వాగు పై పెద్ద చెక్ డాం ప్రభుత్వం నిర్మాణం చేయడం వల్ల , నీటి సామర్థ్యత గ్రౌండ్ వాటర్ పుష్కలంగా ఉన్నది . వర్షాధారం పైన వ్యవసాయం చేస్తున్న ఈ గ్రామ గిరిజన రైతులకు వ్యవసాయ బావులు, బావులకు కరెంటు సౌకర్యం కల్పించి , కరెంటు మోటార్లు బిగిస్తే, మరింత వ్యవసాయ అభివృద్ధి జరిగి, గ్రామంలోని గిరిజన కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి జరిగే అవకాశాలు ఉన్నాయి. ఏది ఏమైనా సంస్కృతి సంప్రదాయాలకు ,ఐక్యతకు మారుపేరైన, వివిధ సంఘాలతో నిలయమైన ఈ గ్రామము ,ఇక్కడ ఇప్ప పువ్వు లడ్డు ప్రసిద్ధిగాంచి, గ్రామానికి ప్రత్యేక ఆకర్షణంగా నిలువగా , భారత దేశ రాష్ట్రపతి గారి నుండి ఆహ్వానం అందడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది .ఏది ఏమైనా ఈ గ్రామము సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా ప్రసిద్ధిగాంచి, పలు గిరిజన గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి కాదు.

## జాతీయ సహజ వ్యవసాయ మిషన్ పథకం లో భాగంగా సి ఆర్ పి /కృషి సఖిలకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సం.

- కేంద్ర ప్రభుత్వం రసాయనాలు లేకుండా సేంద్రీయంగా సహజ పద్ధతిలో వ్యవసాయం....
- ఆహార ఉత్పత్తులను ఉత్పత్తి చేయడాన్ని ప్రోత్సహిస్తుందని...
- రైతుల సాగు ఖర్చును తగ్గించి, ఆదాయాన్ని పెంచడం, నేల సారాన్ని మెరుగుపరచడం. ఈ పథకంఉద్దేశం...




**జనసముద్రం న్యూస్:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మంగళవారం ,జిల్లా వ్యవసాయ అధికారి అధ్యక్షతన , జాతీయ సహజ వ్యవసాయ మిషన్ పథకం లో భాగంగా సి ఆర్ పి CRP/కృషి సఖిలకు 5 రోజుల శిక్షణ మరియు ప్రారంభోత్సం కార్యక్రమాన్ని ఙూరా డి ఏ ఓ వివేర హోటల్ లో లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.
జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ,
1.జాతీయ సహజ వ్యవసాయ మిషన్ అనేది రసాయన రహిత, పర్యావరణ అనుకూల సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకం అని.
2. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం రైతుల సాగు ఖర్చును తగ్గించి, ఆదాయాన్ని పెంచడం, నేల సారాన్ని మెరుగుపరచడం. ఈ పథకం సాంప్రదాయ వ్యవసాయ జ్ఞానం ఆధారంగా, సింథటిక్ రసాయనాలు, ఎరువులు లేకుండా ఆహార ఉత్పత్తులను ఉత్పత్తి చేయడాన్ని ప్రోత్సహిస్తుందని,
3.రసాయన రహిత వ్యవసాయం: పురుగుమందులు, రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి సహజ పద్ధతుల్లో పంటలు పండించడం. రైతు ఆదాయం పెంపు: సాగు ఖర్చులను తగ్గించడంద్వారారైతుల ఆదాయాన్ని పెంచడంఅని,
4.నేల సారాన్ని, ఉత్పాదకతను మెరుగుపరచడం.
5. పర్యావరణ వ్యవస్థ ఆధారిత, స్థిరమైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం అని వారు తెలిపారు.
ఈ కార్యక్రంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి. వెంకటేశ్వర రావు (భువనగిరి), వి. శాంతి నిర్మల (యాదగిరిగుట్ట), ఎస్. శ్రీనివాస్ (ఆలేరు) ,మిత్ర ఫౌండేషన్ (NGO ఎన్ జి వో) ప్రెసిడెంట్ రామచంద్రయ్యా , ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ సందీప్ , తెలంగాణ టి హబ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ , కె. ఇందిరా రెడ్డి ,మరియు వ్యవసాయ అధికారి (సాంకేతిక విభాగం) రావుల ప్రశాంతి , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ జేఏసీ పిలుపుతో రాణిగంజ్ డిపోలో ఎర్రబ్యాడ్జీలతో కార్మికుల నిరసన

**జనసముద్రం న్యూస్, సికింద్రాబాద్,జనవరి 20**
ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు సికింద్రాబాద్‌లోని రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో కార్మికులు ఉత్సాహంగా ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. మధ్యాహ్నం జరగనున్న నిరసన కార్యక్రమానికి సిద్ధంగా ఉన్నామని కార్మికులు తెలిపారు.
ఆర్టీసీ జేఏసీ జిందాబాద్ నినాదాలతో కార్మికులు తమ డిమాండ్లను వినిపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన కార్మికుల సమస్యలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రులను కలిశారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారిని అపాయింట్‌మెంట్ కోసం జేఏసీ తరఫున లేఖను సమర్పించారు.
ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయాలని, గత ప్రభుత్వం పక్కన పెట్టిన యూనియన్లతో చర్చలు జరిపి నిర్ణయాలను అమలు చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది.




2021 సంవత్సరానికి సంబంధించిన పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలని, 2017 పే స్కేల్ ఏరియర్స్‌ను తక్షణమే చెల్లించాలని కోరారు.
రిటైర్మెంట్ పొందిన కార్మికులకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్మికులపై పెరిగిన పని భారాన్ని తగ్గించాలని, అధికారులు పెంచిన కిలోమీటర్లను తగ్గించాలని డిమాండ్ చేశారు.
ఈ డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి డిపోలో మధ్యాహ్నం మీటింగ్‌లు నిర్వహించి కార్మికులకు అవగాహన కల్పించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా ఆర్టీసీపై చొరవ తీసుకొని కార్మికుల సంక్షేమాన్ని అమలు చేయాలని జేఏసీ నాయకులు కోరారు.
ఈ కార్యక్రమంలో సుద్దాల సురేష్ (జేఏసీ కో-కన్వీనర్), డి. రామచందర్, సీ.ఎన్. కృష్ణ, బి. శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి




**జనసముద్రం న్యూస్:**
భువనగిరి మండల సర్పంచ్ ల ఫోరమ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను భువనగిరి మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి సర్పంచ్ శ్రీ జక్క రాఘవేందర్ రెడ్డి ఈరోజు హోటల్ వివేవరా లో సుజల దాత, భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, భువనగిరి నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గారి చే ఆవిష్కరణ చేయించారు. ఈకార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ శ్రీ జడల అమరేందర్ , రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలుపుల అమరేందర్ , బి ఆర్ఎస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు తుక్కాపురం సర్పంచ్ శ్రీ జనగాం పాండు , భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ బీరు మల్లయ్య , మాజీ ఎంపీపీ, అతికం లక్ష్మి నారాయణ ,సర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి ర్యాకల సంతోష శ్రీనివాస్ ,మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కంచి మల్లయ్య భువనగిరి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎ వి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి గార్లు మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు మరియు బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడి రాజీనామా కాంగ్రెస్ లో చేరిక

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 20)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు నాగపురి రాజు తన పదవికి రాజీనామా చేసి మంగళవారం సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు
ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి చాలామంది నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని అన్నారు పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ హరిదాస్ నగర్ సర్పంచ్ చిరం నాగరాజు సింగారం మాజీ సర్పంచ్ మల్లేశం గుర్రాల రాజిరెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి పార్టీలో చేరిన వారికి షేక్ సమీర్ ఇమ్మడి స్వామి ద్యాగల జాషువా ముత్యాల నరేష్ షేక్



సాదిక్ లకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు సింగారం కాంగ్రెస్ నాయకుల షేక్ గఫర్ వాసర వేణి దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు
## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సత్యం



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఒలుగొత్తుల సురేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
ఆయన మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని రాబోవు చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మనుపాటి మల్లేశం, ఒలుగొత్తుల నరసయ్య, ఇరిశెట్టి సునీల్, మావురపు అజయ్ ఉన్నారు.
కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుర్మపల్లిలో సీఎం కప్ 202526 క్లస్టర్ టోర్నమెంట్ ప్రారంభం



**చింతపల్లి జనవరి 20 జనసముద్రం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 202526లో భాగంగా కుర్మపల్లి క్లస్టర్ స్థాయి క్రీడా టోర్నమెంట్ మంగళవారం జడ్పిహెచ్ఎస్ కుర్మపల్లి పాఠశాల మైదానంలో ఘనంగా ప్రారంభమైంది.
ఈ కార్యక్రమాన్ని కుర్మపల్లి గ్రామ సర్పంచ్ కట్టా మహేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్లస్టర్ స్థాయి టోర్నమెంట్‌లో క్రిష్టార్యానిపల్లి, పీకే మల్లేపల్లి, ఎం. మల్లేపల్లి, సాయి రెడ్డి గూడెం, కుర్మపల్లి గ్రామాల నుంచి ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా, క్రమశిక్షణతో కూడిన పోటీలు జరగడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. పద్మచారీ, గ్రామ సెక్రటరీ శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులుఉపాధ్యాయినులు, గ్రామ పెద్దలు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. సీఎం కప్ ద్వారా గ్రామీణ స్థాయిలో క్రీడల అభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న యువకుని అరెస్ట్: మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ జనవరి 20**
మహబూబబాద్ పట్టణ పరిధిలో గతవారం నమోదుచేసిన గంజాయి అక్రమ రవాణా కేసులో మూడవ నిందితుడైన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు గ్రామానికి చెందిన డాకురి నవీన్, తండ్రి పేరు కొమురయ్య, 32 సం,,అనే వ్యక్తిని మహబూబాబాద్ టౌన్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి గారు తెలిపిన వివరాల ప్రకారం, నిన్న తేది: 19-01-2026, సోమవారం సాయంత్రం మూడుకోట్ల సెంటర్ లో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానితుడైన వ్యక్తిని విచారించగా, అతనికి కూడా నేరంలో ప్రమేయం ఉన్నట్లు ఒప్పుకున్నాడు, నిందితుని వద్ద నుంచి ఒక



మొబైల్ ఫోన్ మరియు TS16FD6906 నెంబర్ గల జుపిటర్ స్కూటీని స్వాధీనం చేసుకుని జ్యుడిషియల్ కస్టడీ కి తరలించినట్లు ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపినారు.

## సిఐ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ క్యాంపెయిన్.పై అవగాహన సదస్సు




**జన సముద్రం న్యూస్ జనవరి 20**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు గాను ప్రారంభించిన.అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ మన కుటుంబాలకు ఒక పియోమైజ్ లోభాగంగా ఈరోజు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఎస్పీఆదేశాల మేరకు అశ్వరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని ఫైర్ కాలనీ వద్ద వాహనదారులతో రోడ్డు ప్రమాద నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై యయాతి రాజు మాట్లాడుతూ, హెల్మెట్, సీటు బెల్టు ప్రాముఖ్యత. మద్యం సేవించి డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే అనర్థాలను గతంలో ఈ ప్రాంతంలో జరిగిన సంఘటనను ఉదహరిస్తూ వివరించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా గ్రామస్తులను కోరినారు.
ఆ తర్వాత గ్రామస్తులందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞను ఏమంటారు ప్రతిజ్ఞను చేపించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ పింగిలి నాగరాజు . కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్. తుమ్మ రాంబాబు. కానూరి మోహన్రావు. ఆకుల శ్రీను. మిండ హరిబాబు.అల్లాడి వెంకట్రామారావు. తుమ్మ రాంబాబు. చిన్నంశెట్టి సత్యనారాయణ. చిన్న శెట్టి యుగేందర్.తగరం ముత్తయ్య. నార్లపాటి అశోక్. నాగ కిషోర్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన పలు కుటుంబాలు

**జనసముద్రంన్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. :**
అశ్వరావుపేట గ్రామంలో చిన్నంశెట్టి వారి వీధి లో ఉన్న పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ జాయిన్ అయ్యారు. వీరికి జూపల్లి రమేష్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలకు ఆయన పరిపాలనకు ఆకర్షితులై అభివృద్ధి కార్యక్రమాలను చూసి తాము కాంగ్రెస్ పార్టీలో చేరాము అని తెలిపారు. జాయిన్ అయినవారు.



చిన్నంశెట్టి సుబ్బారావు. చిన్నంశెట్టి శ్రీనివాసు. మొగళ్ల సర్వేశ్వరంరావు. చిన్నంశెట్టి అప్పారావు. మంకెన ప్రసాదు. అయినల స్నేహితు. ఈదర సాయి. చిన్నంశెట్టి నరేంద్ర. పచ్చకర్ల సురేష్ బాబు. రాజనాల మురళి. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. సుంకవల్లి వీరభద్రరావు.రేమల్ల కేదార్నాథ్. చిన్నంశెట్టి సత్యనారాయణ. నంద్రు రమేష్.తాడేపల్లి రవి. పసుపులేటి శేఖర్. చిన్నంశెట్టి నాగు.తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం బాలికల ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ని బహుకరించిన ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ జనవరి 20**
మహబూబాబాద్ జిల్లా ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బయ్యారం బాలికల ఉన్నత పాఠశాలలో ఉచితంగా కంప్యూటర్ పంపిణీ చేయడం జరిగింది. జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని పాఠశాలలో ఎంపిక చేసుకొని వివిధ సృజనాత్మకత లో భాగంగా సైన్సు, ఎన్విరాన్మెంట్, పెయింటింగ్, డ్రాయింగ్స్ లో పిల్లలు ముందు ఉన్నారని బయ్యారం గర్ల్స్ హై స్కూల్ ఎంపికైనందున, పిల్లలకు అవసరం ఉంటుందని ఇచ్చారు. పాఠశాల విద్యార్థులకు వివిధ రంగాల్లో ముందుకు రానివ్వాలని ఉద్దేశంతో పలు రకాల ఆక్టివిటీలు నేర్చుకుంటారని వాళ్ల సంస్థ వాళ్ల క్రియేటివ్ క్లబ్ కోఆర్డినేటర్ తాటి మల్లయ్య ఆధ్వర్యంలో ఉచితంగా కంప్యూటర్ పంపిణీ చేయడం జరిగింది.
ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు మా విద్యార్థుల కోసం కృషిస్తున్నందుకు స్రవంతి, మల్లయ్య కి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

## కాంగ్రెస్ పార్టీ బొమ్మయి పల్లి అభ్యర్థి గా అంజి రెడ్డి



**జనసముద్రం న్యూస్:**

భువనగిరి పట్టణం లోని స్థానిక బొమ్మయి పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా గంజి అంజి రెడ్డి ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు ఈ సందర్భంగా వారు శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి సన్మాన కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్ రెడ్డి బద్దం బుచ్చిరెడ్డి పార్వతి మల్లేశం తదితరులు పాల్గున్నారు.

## జనసముద్రం దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన నేరేడుమెట్ సీఐ సందీప్ కుమార్



**మల్కాజిగిరి,20 జనవరి,జనసముద్రం న్యూస్**

ప్రముఖ దినపత్రిక జనసముద్రం వార్షిక క్యాలెండర్‌ను మంగళవారం నేరేడుమెట్ సీఐ సందీప్ కుమార్ ,ఎస్సై చంద్రశేఖర్ తో కలిసి ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా సీఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ,**

ప్రజాస్వామ్యంలో పత్రిక రంగం నాలుగో స్తంభంగా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. జర్నలిజం విలువలను కాపాడుతూ నిరంతరం ప్రజల తరపున నిలబడుతున్న జనసముద్రం దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసముద్రం దినపత్రిక ప్రతినిధులు, మహేష్ ,కుమ్మరి రాజు,తుపాకుల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**- కళ్లున్న కబోదిలు బిఆర్ఎస్ బీజేపీ నాయకులు**
**- కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా అభివృద్ధి జరుగుతలేదని అంటున్నారు**
**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ (జనసముద్రం న్యూస్):**

పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. రేకుర్తి 20వ డివిజన్ లో 10లక్షలతో యుజిడి పైపు లైన్ మరియు రోడ్డు ఫార్మేషన్ పనులు ప్రారంభించారు. శాషామహల 37 డివిజన్ లో 10లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా బిఆర్ఎస్, బీజేపీ నాయకులకు కనిపిస్తలేదని కళ్ళున్న కబోదిల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు.

రాబోయే రోజుల్లో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా ముందుకు సాగుతామని అన్నారు.

ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్, లయక్ ఖాద్రి, అబ్దుల్ రహమాన్, నిహాల్ అహ్మద్ అస్తపురం రమేష్,అస్తపురంతిరుమల,వెన్నంరజితారెడ్డి,పర్వతం మల్లేశం, జక్కుల మల్లేశం, గంగిపెల్లి సంపత్, ఆవూరి లత, కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బంజారా ల మహా జాతర ను విజయవంతం చేయండి

### సేవా లాల్ వెంకన్న నాయక్..రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ జనవరి 20**

మహబూబాబాద్ జిల్లా సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా బంజారాల సాథీ భవానీ మహా జాతర జనవరి 27 నుండి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు జరిగే మహా జాతర కు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని,జాతర స్థలం ..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేగళ్ళ క్రాస్ రోడ్ వద్ద...నేడు మానుకోట జిల్లా అంబేద్కర్ సెంటర్ లో సేవా లాల్ సేన ఆధ్వర్యంలో జాతర పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ..బంజారా లా సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలని,మన పండుగలను. కాపాడుతూ..సేవాలాల్ మహారాజ్ ఆశయాలను అలాగే మన 7 గురు వన దేవతలు అయిన సాథీ భవానీ లను పూజించే జాతరను బంజారా జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జరిగే మహా జాతర కు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు..

ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి మాలోత్ సురేష్ నాయక్, ఏఐబిఎస్ఎస్ నాయకులు బానోతు రాము నాయక్,సేవా లాల్ సేన పట్టణ నాయకులు గుగులోత్ మాలు



నాయక్,రాములు నాయక్, మోతిలాల్ నాయక్, హరినాయక్,రాందాస్‌నాయక్,మోహన్‌నాయక్,హాథీ రాం నాయక్ పాల్గొన్నారు

## పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జనవరి 20**

మహబూబాబాద్‌జిల్లా,రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని గాధే రుక్మ రెడ్డి పాఠశాల & మరిపెడ పట్టణంలో సెయింట్ అగస్టిన్ పాఠశాల & దంతలపల్లి పట్టణంలో సెయింట్ మేరీ పాఠశాల పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు...

ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి అన్నారు..

ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఐ వీరభద్ర ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను ఘనంగా నిర్వహించిన జన్నారం పోలీస్ సిబ్బంది

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జన సముద్రం న్యూస్ జనవరి 20**

సేఫ్‌విలేజ్ కాంపెయిన్ లో భాగంగా మంగళవారం సాయంత్రం రహదారి భద్రత నియమాలపైన అవగాహన కల్పించడం కోసం జన్నారం పట్టణ కేంద్రం లోని తెలంగాణ విగ్రహం పొనకల్ గ్రామ పంచాయతీ రహదారి లో జన్నారం మండలం పోలీస్ అధికారులు సమిష్టిగా రహదారి భద్రతా నియమాల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఇందులో భాగంగా ఎస్ ఐ ముత్యం మరియు స్టేషన్ బృందం నేతృత్వంలోని కనువిప్పు పోలీస్ కళాబృందం రహదారి భద్రత యొక్క ప్రాముఖ్యతను



చాటి చెప్పే విధంగా ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు ప్రమాదాలు జరిగిన విధమును తెలిపే విధానలను కూడా ప్రదర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా జన్నారం ఎస్ ఐ ముత్యం మాట్లాడుతూ రాజీవ్ రహదారి పక్కన గ్రామాల ప్రజలందరూ రాంగ్ రూట్లో వాహనాలు నడుపుకుంటూ రావడం చాలాసార్లు గమనించామని అలా చేయడం వల్ల రహదారి పై ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువ ఉంటుంది కాబట్టి కొద్దిగా దూరం అయిన సరే సరైన దారిలో వాహనాలు నడపాలని సూచించారు. గ్రామ వాసులతో రహదారి భద్రతా నియమాలను పాటిస్తామని భద్రతా ప్రతిజ్ఞను చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జన్నారం ఎస్ ఐ ముత్యం తో పాటు పోలీస్ సిబ్బంది.

## మానుకోట మున్సిపాలిటీలో నిధుల వరద..

**- 26,2,3 వార్డులో 1కోటి72లక్షల రూపాయల వ్యయం తో అభివృద్ధి పనులకు**
**- ఎమ్మెల్యే మురళీ నాయక్ ,డీసీసీ అధ్యక్షురాలు ఉమా నాయక్ శంకుస్థాపన..**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జనవరి 20**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధిలో మానుకోట మున్సిపాలిటీని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్..అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్.. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పరుగులు పెట్టనుంది.

ఒకే రోజు రూ.1కోటి 72 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే మురళీ నాయక్ రికార్డు సృష్టించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మానుకోట పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పలు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ,**

మానుకోటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి



ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, కేటాయించిన ప్రతిరూపాయినిప్రజలమేలుకోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## సాయి కుమార్ కంటి ఆపరేషన్‌కు వడ్త్య రమేష్ సహాయం

**చింతపల్లి జనవరి 20 జనసముద్రంన్యూస్ :**
చింతపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన అదిమల్ల సైదులు గారి కుమారుడు అదిమల్ల సాయి కుమార్ కు రెండు కళ్ల కంటి చూపు ఆపరేషన్ విజయవంతంగా జరగడంలో బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ సహకరించారు. కంటి చూపు ఆపరేషన్‌కు అవసరమైన సహాయం అందించినందుకు కృతజ్ఞతగా, కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వడ్త్య రమేష్ వారి నివాసానికి వెళ్లగా, కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆపరేషన్ అనంతరం అదిమల్ల సాయి కుమార్‌కు కంటి చూపు రావడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల శంకర్, అశోక్, ఉప్పల యాదయ్య, కాలేదు, నర్సింహ, భాస్కర్ శర్మ, మసారీ పెద్దయ్య, కృష్ణయ్య, నల్లబెల్లి లాలయ్య, నాగేటి వెంకటేష్ మధు, విష్ణు భాస్కర్, స్వామి, సిద్ధి స్వామి, జ్ఞానేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలోని సమస్యలను పరిష్కరిస్తా :- డిండి సర్పంచ్



**జనసముద్రం న్యూస్ జనవరి 20: డిండి :**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి మంగళవారం సందర్శించారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు,మధ్యాహ్న భోజనం, విద్యార్థుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీతాంజలి,ఉపాధ్యాయుల బృందం సర్పంచ్ రవి,ఉప సర్పంచ్ కౌసర్ రషీద్ లను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.తిరుపతయ్య,కె ధనమ్మ,పి. సరోజ,యం.అనిత,ఎల్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 43 లక్షల నిధులతో వాటర్ వర్క్స్ పైప్లైన్ పనులను మొదలుపెట్టిన అధికారులు

- రవాణా సౌకర్యానికి అంతరాయం
- అనేక ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జనవరి 20**
ఆనంద్ బాగ్ లో జరుగుతున్న వాటర్ వర్క్స్ పైప్లైన్ పనుల ద్వారా మల్కాజిగిరి నుండి ఆనంద్ బాగ్ వెళ్లేదారి బంద్ అవడంతో వాహనాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగం రాజు యాదవ్,సునీల్, పవన్ కలిసి పరిశీలించారు.
43 లక్షల నిధులతో జరుగుతున్న ఈ పనులు అతి త్వరలో పూర్తవుతున్నాయని త్వరలోనే రోడ్డు మార్గం పునరుద్ధరణ జరుగుతుందని తెలిపారు.
రోడ్డులో రైల్వే,వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి పనుల రిత్యా స్థానికులకు వివిధ మార్గాల ద్వారా వెళ్లాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయని రెండు,మూడు రోజుల్లో పనులు పూర్తి



కానున్నట్లు అధికారులు తెలిపారని సంపత్ పేర్కొన్నారు.

## కావడిగుండ్ల లో పులుల పంజా భయాందోళన లో గ్రామస్తులు







**జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,**
అశ్వారావుపేట మండలం ఎన్నో ఏళ్ల నిశ్శబ్దాన్ని చేదిస్తూ కావడిగుండ్ల అడవి ప్రాంతంలో మళ్ళీ పులుల గర్జన వినిపిస్తోంది. సుదీర్ఘ కాలం తర్వాత ఈ ప్రాంతంలో పెద్ద పులులు సంచరిస్తుండటంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా పులులు పశువులపై దాడి చేసిన ఘటన గ్రామస్తుల నిద్రను దూరం చేస్తోంది. కావడిగుండ్ల గ్రామానికి చెందిన రైతు సోడెం నాగేశ్వరరావుకు చెందిన పాడి పశువులపై పులులు విరుచుకుపడ్డాయి.అర్ధరాత్రి సమయంలో పులులు మెరుపు దాడి చేశాయి. ఒక ఆవును చంపి, దాని రక్తాన్ని తాగిన గుర్తులను చూస్తుంటే పులుల ఉద్ధృతి అర్థమవుతోందని ఆవుతో పాటు ఉన్న దూడను చంపి, నోట కరుచుకుని సమీపంలోని వాగు వరకు మోసుకెళ్లి అక్కడ తిన్నట్లు పాదముద్రలు, రక్తపు మరకలు, మిగిలిపోయిన దూడ కళేబరాన్ని స్థానికులు గుర్తించారు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన పశువుల కళేబరాలను పరిశీలించి, పంచనామా నిర్వహించారు. పులుల పాదముద్రలను సేకరించి, అవి ఏ దిశలో వెళ్లాయో ఆరా తీస్తున్నారు.
పులుల సంచారం ధ్రువీకరించబడటంతో అటవీ శాఖ అధికారులు గ్రామస్తులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాబోయే మూడు రోజుల పాటు ఎవరూ అడవి వైపు గానీ, వ్యవసాయ పొలాల వెంబడి గానీ వెళ్లకూడదని, పశువుల కాపరులు కూడా అప్రమత్తంగా ఉండాలని, పులులు ఆకలితో ఉన్నందున మనుషులపై కూడా దాడి చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎన్నో ఏళ్ల తర్వాత మళ్ళీ పులుల జాడ కనిపించడంతో కావడిగుండ్ల ప్రజలు అడుగు బయట పెట్టాలంటేనే భయపడుతున్నారు. పొలాల్లో పనులు ఆగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పులులను అడవి లోపలికి పంపేలా చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన రైతు నాగేశ్వరరావుకు పరిహారం అందించాలని కోరుతున్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరు

- స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ ...
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య..





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.
మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా... మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.98,23,458 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు.
అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ప్రవేశ పెట్టిందని రాష్ట్రంలో 265 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేసినట్లు అందుకు గాను ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ధనిక కుటుంబ సభ్యులు ఏ బియ్యం అయితే తింటున్నారో అవే సన్న బియ్యం ప్రతి పేద ప్రజలు కడుపు నిండా అన్నం తినాలనే లక్ష్యంతో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అర్హులైన 16,152 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా , బలోపేతం చేయడం కోసం పెట్రోల్ బంకులు కూడా మహిళల పేరున ఇస్తున్నామన్నారు. ప్రతి పేద వారు సొంత ఇంట్లో ఉండాలనే గొప్ప లక్ష్యంతో ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. యాదగిరిగుట్ట తో పాటు యాదగిరిగుట్ట టౌన్ కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం 100 కోట్లతో యాదగిరిగుట్టలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. కొత్తగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. యాదగిరిగుట్టలో 210 కోట్ల వ్యయ తో చేపట్టిన పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కావొస్తున్నందున ప్రతి ఇంటికి గోదారి జలాలు అందుతాయన్నారు. గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్ట్ పూర్తి అయితే పరిసర ప్రాంతాలకు , రైతులకు లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు.
ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజాపాలన ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని, అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రతి ఆడ బిడ్డకు పుట్టింటి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలో ఇళు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని, అభివృద్ధి పథంలో యాదగిరిగుట్టను ముందంజలో ఉండాలన్నారు.
అనంతరం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కు గాను వివిధ బ్యాంకులు మరియు శ్రీనిధి వారి సహకారంతో 87 సంఘాలకు రూ.12,73,00,000 బ్యాంకు లింకేజి చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు పరామర్శించిన ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జు పటేల్







**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ జనవరి 20**
జన్నారంమండలంలోని టీజీ పల్లె గ్రామ సర్పంచ్ కుదిరే వెంకన్న నాన్న కుదిరే రాయమల్లు, రెండ్ల గూడా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి చిన్న నాన్న రామచంద్ర రెడ్డి, బాదంపల్లి మాజీ ఎంపీటీసీ నాయిని రాయమల్లు అమ్మ భూచవ్వ ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడంతో వారి నివాసంకి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించిన నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ .వారి వెంట బంగారు తండా సర్పంచ్ భూక్యా నిర్మలా భాయ్, కావాల్ సర్పంచ్ సక్రూ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, మండల అధ్యక్షులు ముజార్ఫ్ అలీ,మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య,మేకల మాణిక్యం,మాజీ కమిటీ చైర్మన్ సతీష్, సుధాకర్ నాయక్, సత్తెన, షాకీర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పెద్దవేడు గ్రామపంచాయతీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి

**చేవెళ్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 20**
షాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా పెద్దవేడు గ్రామపంచాయతీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను సర్పంచ్ గారి నాయకత్వంలో విజయవంతంగా అభివృద్ధి చేశారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు, మురుగు నీటి ఇబ్బందులు నివారించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టగా, ప్రస్తుతం డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుండటంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుతో గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడడంతో పాటు ఆరోగ్య సమస్యలు తగ్గే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులు గ్రామ అభివృద్ధికి



మైలురాయిగా నిలుస్తాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. గ్రామ హితాన్ని దృష్టిలో



పెట్టుకొని ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ తెలిపారు.



# గుండెపోటుతో కొయ్యూరు తహసీల్దార్ ఎస్.ఎల్.వి. ప్రసాద్ ఆకస్మిక మృతి.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.జనవరి తేది 20**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.ఎల్.వి.ప్రసాద్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.
మంగళవారం జిల్లా కలెక్టర్‌తో జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు.సిబ్బంది వెంటనే అప్రమత్తమై రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా,వైద్యులు సి పి ఆర్ చేసి ప్రయత్నించినప్పటికి ఫలితం లేకపోవడతో ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు.తహసీల్దార్ ఆకస్మిక మృతి పట్ల కొయ్యూరు మండలంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.ప్రజలు,అధికారులు ఆయనకు నివాళులు అర్పిస్తూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# పొలంపిలుస్తుందికార్యక్రమంనిర్వహించిన ,మండలవ్యవసాయ అధికారి సిహెచ్. సూరిబాబు.




**(మైలవరం) జనవరి 20: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు. మండలంలో పినపాక గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పంట లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి వివరించడం జరిగింది.మొక్కజొన్న లో కత్తెర పురుగు ఉధృతి గమనించడం జరిగింది,దీనిని నివారించడానికి .ఎమేషన్ బెంజోట్ (ప్రోక్లైన్) మందును ఎకరాకు 80 గ్రాములు 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవలెను. దీనికి 5 మిల్లీలీటర్లు వేప నూనెని లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవలెను.
ఈ రబీ సీజన్లో పంటవేసిన (మొక్కజొన్న & వరి) రైతులందరూ పంట నమోదు తప్పనిసరిగా మీ గ్రామ రైతు సేవ కేంద్రంలో పనిచేస్తున్న వి ఏ ఏ/వి హెచ్ సంప్రదించి పంట నమోదు పూర్తి.చేసుకోగలరు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సూరిబాబు మరియు సిబ్బంది రైతులు మరియు గ్రామం ప్రముఖులు పాల్గొని పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ బ్రహ్మయ్య





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి20:**
ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి-2 డాక్టర్ వల్లూరి బ్రహ్మయ్య మంగళవారం మండల పరిధిలోని చేనువారిపల్లి, బోయపల్లి, అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలు, మంటపంపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మికి తనిఖీ చేశారు . మంటపంపల్లి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను పరిశీలించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, తరగతి వారీగా పిల్లల అభ్యసన సామర్థ్యాలు, ఎఫ్ఎల్ఎన్, యు-డైస్ ఫారమ్ వెరిఫికేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలను తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమిట్టలో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ కిచెన్ షెడ్‌ను పరిశీలించారు.

# అధిక చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు- జిల్లా రవాణా శాఖ అధికారి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 20:**
అధిక చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు చేసినట్లుగా జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 9-1-2026 నుంచి 18-1-2026 వరకు ప్రైవేటు బస్సులలో అధిక చార్జీల వసూలుపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ ప్రత్యేక డ్రైవ్‌ను అధికారులు సమర్థవంతంగా చేపట్టి, అధిక టికెట్ చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు చేసి రూ.4,10,000 జరిమానా విధించినట్లుగా పేర్కొన్నారు. అనుమతి లేకుండా నడపడం, పన్నులు చెల్లించకపోవడం, డాజ్లింగ్ లైట్లు వాడటం తదితర ఉల్లంఘనలపై మరో 15 కేసులు నమోదు చేసి రూ.32,350 జరిమానా విధించారని, ప్రయాణికుల నుంచి అందిన అధిక చార్జీల ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకొని, బస్సు యజమానులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించామని, అసాధారణంగా టికెట్ చార్జీలు వసూలు చేసిన ట్రావెల్స్‌పై తనిఖీల సమయంలో చలాన్లు జారీ చేసినట్లుగా పేర్కొన్నారు.
ఈ చర్యల ద్వారా బస్సుల్లో టికెట్ చార్జీలు ప్రజలకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రయాణికుల భద్రతను కూడా రవాణా శాఖ అధికారులు బస్సుల యాజమాన్యం వారికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇకపై ఎవరైనా చట్ట విరుద్ధంగా అధిక టికెట్ చార్జీలు వసూలు చేస్తే, చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని రవాణా శాఖ అధికారి పేర్కొన్నారు.

# కొయ్యూరు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు సారథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.జనవరి తేది 20**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం,ఆడాకుల పంచాయతీ,కించేలి గ్రామానికి చెందిన పొట్టిక జై విశ్వ వర్ధన్ అనారోగ్య కారణంగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,49,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ చెక్కును కోఆపరేటివ్ డైరెక్టర్ కూనిశెట్టి జోగారావు,మాజీ వైస్ ఎంపీపీ కూనిశెట్టి దివానం,యూనిట్ ఇంచార్జి కూనిశెట్టి సత్తిబాబు,గ్రామ కమిటీ అధ్యక్షులు కూనిశెట్టి అప్పారావు చేతుల మీదుగా అందజేశారు.
ఈ సందర్భంగా ఆడాకుల గ్రామస్తులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు,పాడేరు నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బ్రహ్మాజీ,కేరపు రాంబాబు,కూనిశెట్టి బ్రహ్మరాజు,సాగరి లోవరాజు,ఆకుల రాజబాబు,స్కూల్ కమిటీ చైర్మన్ లంక లోవరాజు,గుల్ల జోగిరాజు, మూక్కి రమణ,బౌలెం తలుపులు తదితరులు పాల్గొన్నారు.



## ఒంటిమిట్టలో నిత్య అన్నదానానికి ఏర్పాట్లు

**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్, జనవరి 20:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయంలోటి టి డి ఆధ్వర్యంలో నిర్వహించే నిత్య అన్నదానానికి టీ టి డిఅధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. ఇందులో భాగంగా బాయిల్ స్ట్రీమ్ మిషన్ ను ఆలయ ప్రాంగణం వద్ద మంగళవారం ఏర్పాటు చేశారు. దీంతో నిత్య అన్నదానానికి మరిన్ని వసతులు సమకూరనున్నాయని టీడీపీ అధికారాలు తెలిపారు. రామ భక్తులు హర్ష వ్యక్తం చేశారు.

# వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : యార్లగడ్డ వెంకట్రావ్







**గన్నవరం నియోజకవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్ :**
గన్నవరంప్రసాదం పాడు వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం ను రాష్ట్ర ప్రభుత్వ పండుగగా అధికారికంగా నిర్వహిస్తుందని గన్నవరం ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు వెల్లడించారు. విజయవాడ రూరల్ ప్రసాదంపాడు శ్రీ వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో, అలాగే
గన్నవరం వాసవి నగర్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవస్థానంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి విశ్వరూప (ఆత్మాహుతి) మహోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యార్లగడ్డ హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.
అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
రాష్ట్ర ప్రభుత్వానికి, గన్నవరం నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయన ప్రార్థించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శాస్త్రోక్తంగా కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి అయిన వాసవీ మాత నిర్యాణం చెందిన పవిత్ర దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండుగగా నిర్వహిస్తుందని తెలిపారు. ఇది ఆర్యవైశ్య సామాజిక వర్గానికి ప్రభుత్వం ఇచ్చే గొప్ప గౌరవమని ఆయన పేర్కొన్నారు.
లోక కళ్యాణం కోసం అమ్మవారు చూపిన మార్గం సమాజానికి ఆదర్శనీయమని అన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై, గన్నవరం నియోజకవర్గ ప్రజలపై నిరంతరం ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు, సేవా సంఘంప్రతినిధులుఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును ఘనంగా సత్కరించారు.
గన్నవరంఏయంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల తహశీల్దార్ కె. శివయ్య, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, గన్నవరం ఉప సర్పంచ్ పాలడుగు నాని , గన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, టీడీపీ నాయకులు బొప్పన హరికృష్ణ, గుజ్జర్లపూడి బాబురావు, సర్నాల బాలాజీ, కోనేరు పెద్దబాబు, బండి వెంకట్రావు (నాని), నబిగాని కొండయ్య, అద్దేపల్లి సాంబశివరావు, కొల్లా ఆనంద్, ముక్కపాటి చైతన్య, కానూరు యుగంధర్, అడుసుమిల్లి నవీన్, కోనేరు వెంకట నారాయణ, దాసరి శ్వేత, లావణ్య, నూతి సుభాషిణి, తుపాకుల శివలీల, మేకల స్వాతి, కొంగన రవి ,పడమట రంగారావు, నిమ్మకూరి మధు, ఆళ్ల దమయంతి, దేవినేని సోలోచన రాణి, మోర్ల నాగబాబు, మేడేపల్లి సురేష్ మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# వైసీపీ సంస్థ గత కమిటీ నిర్మాణం కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ కు ఘన స్వాగతం.

**(తిరువూరు )జనవరి 20జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే స్థానిక ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాసు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ సంస్థ గతగత కమిటీ కార్యక్రమ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ పాల్గొని పార్టీ శ్రేణులకు కమిటీల గురించి దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కలసాని చిన్నారావు తిరువూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే స్థానిక ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాసు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ సంస్థ గత కమిటీ కార్యక్రమ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని



అవినాష్ పాల్గొని పార్టీ శ్రేణులకు కమిటీల గురించి దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వైఎస్ఆర్పిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తు నూరి వెంకటరెడ్డి. ఏ కొండూరు మండల వైఎస్ఆర్పిపి యూత్ అధ్యక్షుడు చీమటా రామకృష్ణ.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ ఆధ్వర్యంలో చేతిపోని క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు

# ముస్లింలపై రాజకీయ పార్టీల వివక్ష.మైనార్టీ భూములు అంటే ప్రభుత్వాలకు ఎందుకు అంత చులకన.

**మైలవరం జనవరి 20: జన సముద్రం న్యూస్ ప్రతినిధి:**
బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ వలే అంజుమన్ భూముల పోరాటానికి అందరూ మద్దతు రావాలి.రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా.ముస్లింలపై అన్ని రాజకీయ పార్టీలు వివక్షత చూపుతున్నాయని, ముస్లిం భూములు అంటే ప్రభుత్వాలకు అంత చులకన ఎందుకని దుయ్యబట్టారు రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా. మంగళగిరిలో అంజుమన్ భూములను అల్తాఫ్ బాబా, భారత చైతన్య యోజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ తో కలిసి పరిశీలించారు.
**ఈ సందర్భంగా ఆయన.మీడియాతో.మాట్లాడుతూ**
నాడు ముస్లింలు ఓట్లు.వేయించుకొని ముస్లింలను జగన్ మోసం చేశారని, నేడు కూటమి ప్రభుత్వం





అదే దారిలో వెళ్తుందని అన్నారు. ముస్లింలకు అన్యాయం జరుగుతుంటే ఆమడ దూరంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీల ఓట్లు కావాలి కానీ వారి కష్టాలు పట్టవా అని అన్నారు. సొంత నియోజకవర్గంలో ఇంత వివాదం జరుగుతుంటే మంత్రి నారా లోకేష్ ఎందుకు ముస్లిం సంఘాలతో చర్చలు జరపడం లేదని అన్నారు. వక్ఫ్ బోర్డు అన్యాయాలనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లిన కృష్ణా జిల్లా ప్రభుత్వ ఖాజీ ను సస్పెండ్ చేయడం దేనికి నిదర్శనం అని అన్నారు, తమ అన్యాయాలను ప్రశ్నించిన వారిని వేధించడం వక్ఫ్ అధికారులకు అలవాటుగా మారిందని తెలిపారు. ముస్లింల భూములు అభివృద్ధి చేయాలంటే వారితో చర్చలు జరిపి ప్రణాళికలు సిద్ధం చేయాలని, అంతేకానీ ఇష్టానుసారంగా లాక్కోవడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు.

# మదనపల్లిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పోలీసుల 'స్పెషల్ డ్రైవ్'.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు







**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 20:**
మదనపల్లి పట్టణంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి, వాహనాల రాకపోకలను సుగమం చేసేందుకు, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మంగళవారం ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు.
మదనపల్లి సీటీఎం రోడ్డులోని టౌన్ బ్యాంక్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ఈ తనిఖీలు చేపట్టారు.
మదనపల్లి ట్రాఫిక్ సీఐ ఎస్. గురునాథ్, ఎస్ఐ శ్రీమతి గాయత్రి ఆధ్వర్యంలో 10 మంది సాయుధ పోలీసులు మరియు ట్రాఫిక్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
రోడ్లపైకి చొచ్చుకొచ్చిన షాపుల బోర్డులను తొలగించి, ఫుట్‌పాత్‌లను ఆక్రమించకూడదని వ్యాపారస్తులను గట్టిగా హెచ్చరించారు.
ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లైసెన్స్ మరియు సరైనపత్రాలుకలిగిఉండాలనిఅవగాహనకల్పించారు.
నో-పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలిపిన వారికి ఫైన్ (జరిమానా) విధిస్తూ, నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలు ఉంచాలని సూచించారు.
ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ గారు మాట్లాడుతూ.. పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రజలు, వ్యాపారస్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.
నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# మూఢ నమ్మకాల నెపంతో దాడులు చేస్తే వారిపై కఠిన కేసులు, నమోదు: ఎస్సై గొల్లపల్లి అనూష,

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జనవరి 20**
మంత్రాలు చేతబడి బాణామతి మూఢనమ్మకమని ఎస్సై అనూష భారత నాస్తిక జన్నారం మండల పరిధిలోని దర్మారం గ్రామంలో సోమవారం జన్నారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పై అధికారుల ఆదేశాల మేరకుపోలీసు కళా బృందం మరియు భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో మూఢనమ్మకాల పై అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్సై అనూష మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన సైన్స్ యుగంలో మూఢనమ్మకాల నమ్మడం దురదృష్టకరమని కొంత మంది మంత్రాల నెపంతో అమాయకులను ఆసరాగా



చేసుకుని పబ్బం గడుపుకొంటున్నారని. మంత్రాలు చేతబడి బాణామతి పేరుతో దొంగ స్వాములు భూతవైద్యులు ప్రజల అమాయకత్వం ఆసరా చేసుకుని మోసం చేస్తున్నారని. మూఢనమ్మకాలను వదిలిపెట్టి పిల్లలని ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. నోట్లో మంటలు లేపడం, పచ్చి వేపాకులపై నీళ్లతో మంటలు లేపడం, ఇనుప చువ్వ నాలుకకు గుచ్చుకోవడం, ఇసుకలో నుండి నానాలు తీయడం, నీటితో మంటలు సృష్టించడం లాంటి ప్రదర్శనలు నిర్వహించి వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపసర్పంచ్, ఎ ఎస్.ఐ, పోలీస్ కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

## కవలలు సోమియా, రేవంత్ ,పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్నదానం

## కనపర్తి. రేవంత్ , కనపర్తి . సోమియ




**రైల్వే కోడూరు జనసముద్రం,న్యూస్ జనవరి, 20**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు గ్రామపంచాయతీ/ జెడ్ హెచ్ డి సి/ రెండవ కాలనీ వాస్తవ్యులు కనపర్తి. జయరామయ్య, కనపర్తి. బుజ్జమ్మ దంపతుల కొడుకు కనపర్తి బాలకృష్ణ, కోడలు కనపర్తి వరలక్ష్మి దంపతుల కవల పిల్లలు ముద్దుల పిల్లలు కనపర్తి రేవంత్ కనపర్తి సోమియా పుట్టినరోజు సందర్భంగా పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు చిన్నారులు కనపర్తి రేవంత్ మరియు సోమియా పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో అద్భుత అన్నదానం జరిపించి అందరి ఆకలి తీర్చారు కనపర్తి సోమియా కనపర్తి రేవంత్ లకు ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు తెలిపారు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు కనపర్తి వారు కుటుంబ సమేతంగా ఆశ్రమం సందర్శించి వారి చేతుల మీదుగా ఆశ్రమంలో అందరికీ వడ్డించి అందరి ఆకలి తీర్చారు జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టం.రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్ మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్, మరియు డైరెక్టర్ , మరియు వృద్ధుల ఆరోగ్య పరిరక్షకులు, భగవద్గీత బోధకులు ప్రత్యేకంగా పాల్గొన్నారు

సమాజంలో ప్రతి ఒక్కరూ పుట్టినరోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు
9703105755,9030068619,8501005384,7893603901,9440883354.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా

- విజయ శేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలు
- ఒంటిమిట్ట జనసేన సీనియర్ నాయకుడు వై. కిరణ్ స్వామి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 20:**

మంగళవారం నందలూరు మండలం చెన్నయ్య గారి పల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడా విజయ శేఖర్ రెడ్డి పెదబాబు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఒంటిమిట్ట సిద్ధవటం మండల నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.

ఆయన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం కూటమి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారని రాబోయే రోజులలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక విధి విధానాలను పాటిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత మన ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడుకి దక్కిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి ( పెదబాబు) ఈ సందర్భంగా తెలియజేశారు ప్రతి కార్యకర్తకు నా అభిమానులకు ప్రజలకు తాను ఉంటానని జన్మదిన వేడుకల్లోభాగంగా ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జనసేన సీనియర్ నాయకుడు యనమదాల కిరణ్ స్వామి. టిడిపి సీనియర్ నేత బాలినేని సుబ్బరాయుడు. టిడిపి సీనియర్ నాయకుడు మెటికల చెనరాయుడు. మరియు భారీ ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో వారాంతపు సంత ప్రారంభం




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 20:**

ఒంటిమిట్టలో శ్రీ కోదండ రామాలయం వెనుకల పంచాయతీ కాళీ స్థలంలో మంగళవారం వారాంతపు సంతను డిప్యూటీ ఎంపీడీవో చలపతి కార్యదర్శి పరిమళ ప్రారంభించారు ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో చలపతి మాట్లాడుతూ వారాంతపు సంత నిర్వహించుకోవడం సంతోష్కరమన్నారు ఒంటిమిట్ట మండలంలో అన్ని గ్రామాల్లో వారాంతపు సంతలో ఏర్పాటు చేసుకొని ప్రజలకు కావాల్సిన సరుకులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు



## మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

## నేటి పర్యటన షెడ్యూల్ వివరాలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల,జనవరి 20;**

పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా 21.1.2026 బుధవారం ఉదయం 10 గంటలకు విజయవాడ లోని ఎన్టీఆర్ భవన్ నందు ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల దాసు ప్రమాణస్వీకారోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

## ప్రహరీ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే చిర్రి





**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు APTWR స్కూల్ లోని సుమారు 50లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం కాబోతున్న ప్రహరీ కి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, టిడిపి అధ్యక్షుడు సుంకవల్లి సాయి, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,కూటమి నాయకులు చిర్రి శ్రీనివాస్, కుంజా రమేష్,నాలి శ్రీను, పద్దం వెంకటకృష్ణ,గూడపాటి అరుణ్,కోలా మధు, బండారు అనిల్,కొప్పుల శ్రీకాంత్,దావీదు,సాంబ, దుర్గారావు పాల్గొన్నారు.

## 22న పల్నాడు జిల్లా కు రానున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ : ఎమ్మెల్యే అరవింద బాబు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జనవరి 20;**

ఈ నెల 22వ తేదీన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పల్నాడు జిల్లా లోని కోటప్పకొండ కు రానున్నారని నర్సరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. కోటప్పకొండ లో నూతన రహదారుల ప్రారంభోత్సవానికి రావాలని అరవింద్ బాబు ఆహ్వానించగా ఈనెల 22న వస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు అరవింద్ బాబు చెప్పారు. కోటప్పకొండ అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మహాశివరాత్రి ఏర్పాట్లు కూడా పరిశీలిస్తారని అరవింద్ బాబు అన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాల కోసం కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అరవింద్ బాబు తెలియజేశారు.

## ప్రజా ప్రభంజనంగా జనవాణి

## ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం:- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి, జనవరి 20**

ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం తప్పకుండా చేకూరుస్తామని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.

మంగళవారం జీలుగుమిల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమం ప్రజా ప్రభంజనంగా మారింది.మండల వ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యే కి వివరించారు. భూసమస్యలు, పింఛన్లు, రేషన్, ఉపాధి హామీ, విద్యుత్, తాగునీరు, రహదారులు, గృహనిర్మాణం తదితర అనేక సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు.

ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులను అక్కడికక్కడే ఆదేశిస్తూ ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని స్పష్టమైన సూచనలు చేశారు.ప్రజలకుఅన్యాయం జరగకుండా అధికారులు






బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,**

"ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను చెప్పుకునే వేదికగా జనవాణి ఉపయోగపడుతోంది. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నేను, అధికారులు కలిసి పని చేస్తాం. ప్రతి అర్జీపై నాణ్యమైన పరిష్కారం అందిస్తాం" అని అన్నారు.

ఈ జనవాణి కార్యక్రమంలో ఎంఆర్వో, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు చిర్రి శ్రీనివాస్, కుంజా రమేష్, నాలి శ్రీను, పద్దం వెంకటకృష్ణ, గూడపాటి అరుణ్, కోలా మధు, బండారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, దావీదు, సాంబ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ శ్రీ సుంకరి అల్వార్ దాస్ గారికి ఘన నివాళి:

## 'నడువు-నడిపించు' నినాదాన్ని ముందుకు తీసుకెళ్దాం

**జనసముద్రం న్యూస్,బీచ్ రోడ్,విశాఖపట్నం,జనవరి21**

వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ విద్యాశాఖ మంత్రి దివంగత శ్రీ సుంకరి అల్వార్ దాస్ గారి వర్ధంతి వేడుకలు, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ శ్రీ ఆర్.ఆర్.ఎస్. మహేష్ గారి పిలుపు మేరకు, బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 7 గంటలకు ఆర్.కె. బీచ్‌లోని సబ్ మెరైన్ మ్యూజియం ఎదురుగా ఈ నివాళి సభను నిర్వహించారు.

ప్రెసిడెంట్ బొట్టా వేణుగోపాలరావు

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అల్వార్ దాస్ గారు కేవలం రాజకీయ నాయకుడే కాక, గొప్ప విద్యావేత్త అని కొనియాడారు. "ఆయన చిన్నతనం నుంచే చదువులో రాణించి, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్‌లో మాస్టర్స్, ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్ర పట్టా పొందారని, విద్యార్థి దశలోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న



స్వాతంత్ర్య సమరయోధుడని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో, విశాఖ ఉక్కు కర్మాగారం కోసం జరిగిన పోరాటాల్లో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయం" అని గుర్తు చేసుకున్నారు.

అసోసియేషన్ కార్యదర్శి దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో 1986లో అల్వార్ దాస్ ప్రారంభించిన వాకర్స్ ఇంటర్నేషనల్ నేడు ఒక మహావృక్షంలా విస్తరించిందని తెలిపారు. "నడువు - నడిపించు" అనే స్ఫూర్తితో ఆయన చేసిన ప్రచారం వల్ల నేడు ప్రపంచవ్యాప్తంగా 1,600 పైగా శాఖలు ఏర్పడి, లక్షలాది మంది ఆరోగ్యవంతులుగా మారుతున్నారని చెప్పారు. ఆయనకు నిజమైన నివాళి అంటే ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమేనని, అందుకే వాకర్స్ సభ్యుల సంఖ్యను పెంచడం, సామాజిక సేవలు విస్తృతం చేయడం, క్రీడలు మరియు యోగాకు ప్రాముఖ్యతనిస్తామని సభ్యులందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు అల్వార్ దాస్ గారితో తమకున్న అనుబంధాన్ని, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. చివరగా శ్రీ జాలివాకర్ గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఈకార్యక్రమంలో పెద్దసంఖ్యలో వాకర్స్, ప్రముఖులు మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొని అల్వార్ దాస్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## భక్తి శ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం.

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మద్దిపాటి.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జనవరి 20 ద్వారకా తిరుమల.**

ద్వారకాతిరుమల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి దేవాలయానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆలయానికి విచ్చేశారు. ఆయనకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్త్రీల ఆత్మ గౌరవానికి వాసవి అమ్మవారు ప్రతీకగా నిలిచారని అమ్మవారి ఆశీస్సులు గోపాలపురం నియోజకవర్గం ప్రజలందరి మీద ఉండాలని అమ్మవారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా కూటమి ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమని ముందుగా అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలచే 102 కలశాలతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదుకా మండపం నుండి ఊరేగింపుగా మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయంలో ఆర్యవైశ్యులు





అభిషేకాలు ,హోమాలు, పూజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ , సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు , బొబ్బ రాము , రేగంటి రాంబాబు , జడ్పిటిసి శామ్యూల్ , మాజీ జడ్పిటిసి సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత , మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గుంటి సత్య ,గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషు , మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాల రావు , అందుగుల రాములు , గువ్వల మావుళ్ళ రావు , జనసేన పార్టీ అధ్యక్షులు అంజి బాబు , బిజెపి అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు , తూంపాటి సత్యనారాయణ , గంటా శ్రీనివాసరావు , పాకలపాటి శ్రీనివాసరావు, పల్లి రాంబాబు , రాచమంటి శీను , ఆచంట సత్యనారాయణ , ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఖాజా నగర్ కాలనీ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 21**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఖాజా నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఖాజా నగర్ కాలనీలో డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కొన్ని చోట్ల విద్యుత్ స్తంబాలు, విద్యుత్ లైట్లు మరియు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫినిసింగ్ లు నిర్మించాలని కాలనీ వాసులు తెలుపగా, కార్పొరేటర్ సంబంధిత అధికారులను అదేధించి వెంటనే విద్యుత్ కు సంబందించిన సమస్యలను పరిష్కరించాలని



తెలియచేసారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుద్యం వంటి పెండింగ్ ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగాతీర్చిదిద్దుతామనికార్పొరేటర్ తెలియచేసారు.

కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, గోపాల్, షౌకత్ అలీ మున్నా, కైసర్, ఖాజా, సుల్తాన్, ఫిరోజ్, ఎమ్.డి గౌస్, ఎస్.కె గౌస్, మెహబూబ్, నవాజ్, అక్బర్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్. జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎ.ఇ యుగంధర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె

జనసముద్రం న్యూస్.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట

ప్రజల సంక్షేమమే, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతున్నఅశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. విద్య, క్రీడలు, గిరిజన సంక్షేమం, మౌలిక వసతుల విస్తరణ, మహిళా అభ్యున్నతి వంటి విభాగాల్లో ఒకే రోజులో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ప్రజల మన్ననలు పొందారు.

ఈ పర్యటన ప్రజలతో మమేకమై పాలన చేయాలన్న ఎమ్మెల్యే ఆలోచనకు ప్రతిరూపంగా నిలిచింది. అభివృద్ధి అంటే ప్రకటనలు కాదుడ నేల మీద కనిపించే పనులేనని మరోసారి నిరూపించారు.

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపిన సీఎం కప్ ప్రారంభోత్సవం గండుగులపల్లి జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఉన్నప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను అభినందిస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

గిరిజన విద్యకు భరోసా రూ.2.40 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన




అంకంపాలెం గిరిజన ఆశ్రమ పాఠశాల వద్ద రూ.2 కోట్ల 40 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

ఈ పనులలో రూ.1 కోటి 60 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణం రూ.80 లక్షలతో ఉపాధ్యాయుల కోసం స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణం ఉన్నాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె అది నారాయణ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని స్పష్టం చేశారు. మౌలిక వసతుల లేమి వల్ల ఏ గిరిజన బిడ్డ కూడా చదువుకు దూరం కాకూడదన్నదే తమ సంకల్పమని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు అన్ని సదుపాయాలతో ఆదర్శంగా నిలవాలన్న దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

అశ్వారావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి హోరు రోడ్లకు శ్రీకారం

తదుపరి అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేటమాలపల్లి, పేరాయిగూడెం, దొంతికుంట ప్రాంతాల్లో ఎమ్మెల్యే జారె అది నారాయణ పర్యటించారు.

మధ్యాహ్నం దొంతికుంటలో రూ.84 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడితేనే ఆర్థిక అభివృద్ధి వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధి చెందేలా సమానంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట చీరల పంపిణీ రోడ్ల ప్రారంభోత్సవంతో పాటు మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల గౌరవం, ఆర్థిక భద్రత, సామాజిక స్థితిగతులు మెరుగుపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలు స్వావలంబనతో ముందుకు సాగితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

మహిళలు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలతో నేరుగా మమేకమైన ఎమ్మెల్యే పర్యటనంతా ప్రజలతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే అక్కడికక్కడే అధికారులకు సూచనలు ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎక్కడా రాజీ పడవద్దని, ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమాలలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా అధ్యక్షులు, యూత్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, బీసీ ఏసీ ఎటీ సెల్ నాయకులు, సేవాదళ్ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడిని ఘనంగా సన్మానం చేసిన.. డీపీఆర్వో పసునూరి రాజేంద్ర ప్రసాద్...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 20

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ రేట్ డిపిఆర్వో ఛాంబర్లో ప్రకృతి ప్రేమికుడు హరిత మిత్ర అవార్డు గ్రహీత.ప్రజా హృదయం స్వచసేవా సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్నను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే (ఐజేయు ) జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్. జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి. సీనియర్ జర్నలిస్ట్ లు రాజమల్లు. గంగుల యాదగిరి. కుమారస్వామి. హెచ్చు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...

రాబోయే భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణకు 17 సంవత్సరాలుగా కృషి చేస్తూ 17 లక్షలకు పైగా మొక్కలు నాటి వాటి రక్షణ కోసం ట్రి గార్డులు పేట్టి వాటికి నీరు పోసి బ్రతికించడం చాలా అభినందనీయమని అన్నారు. ఎవ్వరు ఎక్కడ పోతే



నాకెందుకు అనుకుండే ఈ రోజులల్లో సమాజం బాగుండాలని ఏమి ఆశించకుండా సేవా చెయ్యడం చాలా గొప్ప విషయమని ఇలాంటి వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని విద్యార్డులు.ప్రజలు భాద్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఇలాంటి వారిని గుర్తించాల్సిన అవసరం కూడా మన అందరి పైన ఉందని అన్నారు.

# మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ ఉపాధి విస్తరణ లక్ష్యంగా భవనాల నిర్మాణం, భూ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయిసమీక్ష నిర్వహిం చినజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

జనసముద్రం న్యూస్ జనవరి 20
బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) బలోపేతం, గ్రామీణ జీవనోపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా చేపట్టనున్న వివిధ భవనాల నిర్మాణాలు, భూమి సేకరణ, భూ పరిపాలన అంశాలపై మంగళవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నిర్వహించారు.

ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ఠ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు తదితర సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనాల నిర్మాణానికి 200 చదరపు గజాల విస్తీర్ణంలో అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఈ భవనాలు పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడతాయని తెలిపారు. అవసరమైతే అదనపు భవనాల నిర్మాణానికి కూడా స్థల సేకరణ చేపట్టాలని సూచించారు.

మండల కేంద్రాల్లో మండల సమాఖ్య (మండల సమైక్య) భవనాల నిర్మాణానికి అల్లాపల్లి, అన్నపురెడ్డిపల్లి, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, కరకగూడెం మండలాల్లో 400 చదరపు గజాల విస్తీర్ణంలో భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు తహసీల్దార్లకు స్థల కేటాయింపుకు సంబంధించి తక్షణమే దరఖాస్తు చేయాలని తెలిపారు. చంద్రుగొండ, ఇల్లందు, ములకలపల్లి, ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట మండలాల్లో ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి 450 చదరపు గజాల విస్తీర్ణంలో భూమి సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ గోదాములు వర్షాకాలంలో ధాన్యాన్ని



సురక్షితంగా నిల్వ చేయడానికి దోహదపడతాయని అన్నారు.

ప్రతి మండల కేంద్రంలో 200 చదరపు గజాల విస్తీర్ణంలో లైవ్‌లిహుడ్ వర్క్‌షెడ్‌ల నిర్మాణం ద్వారా మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, మహిళా సమాఖ్య భవనాల సమీపంలో అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. స్థల సేకరణలో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన స్కెచ్‌లు, అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. దాతల నుండి స్వీకరించే భూములను చట్టబద్ధంగా, నిబంధనల ప్రకారం మాత్రమే స్వీకరించాలని స్పష్టం చేశారు.

రెండు రోజుల్లో స్థల సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, పంచాయతీ సెక్రటరీలు, జీపీఓలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఇప్పటికే గుర్తించిన స్థలాలకు సంబంధించిన రెగ్యులరైజేషన్అంచనాలను వెంటనే సమర్పించాలని తెలిపారు.

భూభారతి పోర్టల్‌లో 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని, 70 శాతం కంటే తక్కువ మ్యాపింగ్ ఉన్న ప్రాంతాల్లో బీఎల్‌ఓల ద్వారా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

భూ సేకరణకు సంభందించిన సర్వే పనులు వేగవంతం చేయాలని, జాతీయ రహదారులు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన భూ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అలాగే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, నవోదయ



పాఠశాలలకు సంబంధించిన భూ సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లాలోని ఏడు మండలాల్లో చేపట్టనున్న రీ-సర్వే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమమని, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఇది దోహదపడుతుందని అన్నారు. జీ సర్వేలో భాగంగా భూ సంబంధిత పత్రాలు సరిచూడటానికి అవసరమైన పత్రాలు అందుబాటులో ఉండేలా గ్రామాల్లో టామ్‌టామ్, ప్రచారం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఆర్ఎస్ఆర్ విస్తీర్ణం కంటే అధికంగా ఉన్న భూములను గుర్తించి, ఆన్‌లైన్ పహానీల ఆధారంగా నివేదికలు తయారు చేసి, గ్రామ పరిపాలన అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న ప్రధాన భూ సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, ప్రతి సంవత్సరం వరదలకు గురయ్యే ప్రాంతాలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ భవనాల అవసరాలను గుర్తించి కేటాయింపులు సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు అవసరమైన భూమిని సేకరించి ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాలకు ఆదాయం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల సెన్సస్ సర్వే జాతీయ స్థాయిలో జరుగుతున్న నేపథ్యంలో, చిన్న నీటిపారుదల వనరుల వివరాలను సేకరించి ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని, ఈ సర్వేను జనవరి 25లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# అప్పుల భారంతో యువ కౌలు రైతు ఆత్మహత్య

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి , జనవరి 20;



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో మట్టపల్లి లింగయ్య (38) అనే యువ రైతు, అప్పుల భారం తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే... లింగయ్యకు భార్య శ్రావణి (28)తో పాటు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. పురుగుల మందు తాగిన అనంతరం కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై సమాచారం అందుకున్న దుర్గి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దివంగత ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు





జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 20;

మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, కథానాయకుడు, నిర్మాత దివంగత ఎన్టీఆర్ 30వ వర్ధంతిని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్లవీడు టీడీపీ సీనియర్ నాయకులు, కండ్లకుంట సొసైటీ ఛైర్మన్ బోయిన చిన్న లింగయ్య, బత్తుల అంకమరావు, బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు) బీరవల్లి అక్కిరెడ్డి, అంజిరెడ్డి షేక్ గఫూర్, షేక్ మహబూబ్ బాషా, గుండెబోయిన లింగారావు, బీరవల్లి రామిరెడ్డి,ఆర్.అంజి, బ్రహ్మయ్య,బుక్కాయ్,కొండ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బలభద్రపురం పశువైద్యశాలలో మెగా ఉచిత పశువైద్యశిబిరం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి,జనవరి:20



తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువేధిలో ఉన్న పశువైద్యశాలలో పశు ఆరోగ్యశాఖ సహాయసంచాలకులువై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామఎన్డీయే నాయకులు సొసైటీ చైర్మెన్ మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి మరియు గ్రామ ఎన్డీయే నాయకులు నల్లమిల్లి సుబ్బారెడ్డి(దత్తుడు సుబ్బారెడ్డి) చేతులు మీదుగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామంలోని రైతులుతమ పశువులు ఈ శిబిరం దగ్గరకు తీసుకువచ్చి వాటిని పరిక్షించి వాటికి ఉచితంగా మందులు సరఫరా చేశారు.

ఈ కార్యక్రమంలో డా"ప్రణీత్,దేవిడికింగ్ జె.వి.ఓ. వచ్చిన పశువులకు పరీక్షలు చేసి వ్యాధి ఉందాలేదా అనే విషయాన్ని రైతులకు తెలియజేసి మందులుతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసారు..

# పల్నాడు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ నియామకం



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జనవరి 20;

ఏపీ రాష్ట్రం లోని పల్నాడు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా సంజన సిన్హా ను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా నియమించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి.

పుల్లల చెరువు,జనవరి 21 జనసముద్రం న్యూస్.



సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఎంపిడివో మరియదాసు అన్నారు.

మండలంలోని పిడికిటివానిపల్లి గ్రామ సచివాలయం ను ఎంపిడివో మరియదాసు మంగళవారం తనిఖీ చేశారు.

**ఈ సందర్భంగా ఎంపిడివో మరియదాసు మాట్లాడుతూ,**

సచివాలయ ఉద్యోగులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని,అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందెట్లు చూడాలన్నారు.గ్రామ వార్డు సచివాలయాలలో ఆస్తి,ఇంటి పన్నులు, యం బీయు ద్వారా ఐదు సంవత్సరాల నుండి పది హేను సంవత్సరాలు నిండిన పిల్లలకు ఆధార్ లో వేలి ముద్రలు,కంటి పాపలు,ముఖంఅబ్ డేట్ గురించి,ఏకీ కృత కుటుంబ సర్వే ద్వారా,సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి అర్హులైన వారికి తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ పథకాలు అందాలంటే తప్పని సరిగా వేలిముద్రలు వేయించాలన్నారు.విధుల పట్ల అశ్రద్ధ,నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.స్వర్ణ పంచాయతీ లో ఆన్లైన్ చెల్లింపుల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.వెంకటరెడ్డి,పంచాయతీ అభివృద్ధి అధికారి బాలకృష్ణ,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట నారాయణ,టిడిపి నాయకులు పిడికిటి.కోటేశ్వరరావు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాలాజీనగర్ తండా లో జరుగనున్న 54వ వెంకటేశ్వర స్వామి తిరునాళ్ళ




జనసముద్రంన్యూస్, పిఏపల్లి మండలం, నల్గొండ జిల్లా, జనవరి 20;

54వ వెంకటశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు నల్గొండ జిల్లా పీఏపల్లి మండలం లోని బాలాజీనగర్ తండాలో అంగరంగా వైభవంగా జరగనున్నాయి. కావున వేలాదిగా భక్తులు విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి చేయడమైనది.

# ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ గా ప్రమాణస్వీకారం చేయనున్న మేకల భిక్షం (దాసు)

జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, జనవరి 20;



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్గా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి చెందిన మేకల బిక్షం దాసు నేడు ఉదయం 10 గంటలకు విజయవాడలోని ఎన్టీఆర్ భవన్ నందు గల ఎస్సీ కమిషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పలువురు అతిరథ మహారధులు హాజరుకానున్నారు.

ఈ సందర్భంగా మేకల దాసు వారికి సాదర స్వాగతం పలుకుతున్నారు..



# పారిశుధ్య కార్మికుల ఇబ్బందిని గమనించండి గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి

జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,జనవరి21

నేటి నుండి ఆదేశాలు 15 వార్డులు & జిటిఎస్ & నైట్ ప్యాకేజ్ & మలేరియా సెక్షన్ శానిటరీ వర్కర్స్ టైమింగ్స్ లో మార్పులు గమనించాలని సర్క్యులర్ ఇచ్చరి సదరు విషయంపై అసలే చలికాలం తొందరగా తెల్లారదు దూరము నుండి వచ్చిన కార్మికులకు ఇబ్బంది గమనించాలని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 70 వ వార్డు పారిశుధ్యం కార్మికుల విస్తృత సమావేశం లో జోన్ బాధ్యులు కార్యదర్శి గొలగాని అప్పారావు అన్నారు. అలాగే 71,74, వ వార్డు పారిశుధ్యం కార్మికులు రిటైర్మెంట్ అయినా వాళ్లు కాకినేట్టి సోములు, గొల్ల రాము కు రీ పోస్టింగ్ కొసం సి ఎం ఓ హెచ్ సర్క్యులర్ ఇచ్చిరి. అందుకు అభినందనీయం అని అన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

బుధవారం,జనవరి 21,2026

## షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం గొప్ప అవకాశం

- యూ కె ఎన్ జి ఓ,కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు అభినందనలు
- ఉచిత మెడికల్ క్యాంపులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 29,**

మధిర : షుగర్ వ్యాధిగ్రస్తులకు లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సహాయం చేయడం గొప్ప అవకాశం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం మధిర పట్టణంలో యూ కె స్వచ్ఛంద సంస్థ, కృష్ణంరాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.షుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన విషయం కూడా ఆ రోగులకుతెలియదనిపరీక్షలుచేయిస్తేనే తెలుస్తుందని, ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులు ముందే జాగ్రత్త పడే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రముఖ కథానాయకుడు కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో వారి కుటుంబ సభ్యులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణంరాజు కుమార్తె ప్రసీద చిన్ననాటి నుంచి సేవాభావంతో తన నాన్నగారి పేరిట సేవలు అందిస్తున్న ఆమెను అభినందిస్తున్నట్లు, దీవిస్తున్నట్లు తెలిపారు.

సినీ నటుడు కృష్ణంరాజు కుటుంబంతో తమ కుటుంబానికి మంచి స్నేహబంధం ఉందని కృష్ణంరాజు కూతురు ప్రసీద తన కుమారుడు సూర్య విక్రమాదిత్య స్నేహితులు, ఆ స్నేహభావంతో మధిర నియోజకవర్గంలో పేదల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరగా వారు వెంటనే అంగీకరించి ఇక్కడికి వచ్చి సేవలు అందించడం అభినందనీయం అన్నారు.

ఈ నియోజకవర్గంలో పేదల సంఖ్య ఎక్కువగా ఉంది వారికి వైద్య సహాయం భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలను ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం ఆనందదాయకం అన్నారు.

యునైటెడ్ కింగ్డమ్ లో ప్రసిద్ధ డాక్టర్ అయిన వేణు లండన్ నుంచి ఇక్కడికి వచ్చి సేవలందించడం గొప్ప విషయం అన్నారు. లండన్ వెళ్లి వేణు వద్దా చికిత్స చేయించుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు, సమయం పడుతుంది కానీ వారు నేరుగా మధిరకు వచ్చి ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందిస్తున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని,సూర్య విక్రమాదిత్య,కృష్ణంరాజు శ్రీమతి శ్యామలాదేవి, కృష్ణంరాజు కూతురు ప్రసీద మాజీ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ గారు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలసానిపల్లిలో యువకుడు అనుమానాస్పద మృతి



**జనసముద్రంన్యూస్:,జనవరి:20**

పోలసానిపల్లి-సూరప్పగూడెం జాతీయ రహదారి సమీప పొలాల్లో మంగళవారం వెజ్జు రమేశ్ (27) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సూరప్పగూడెం వాసి అయిన రమేశ్కు ఆర్థిక లావాదేవీల నేపథ్యంలోనే అతని స్నేహితుడే హత్య చేసి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## టిడిపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 20 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమలలో ఇటీవల కాలం లో అశ్వస్థకు గురై హస్పటల్ నుంచి ఇంటికి వచ్చిన తెలుగుదేశం పార్టీ తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి తేలు భరత్ కుమార్ నాన్న తేలు బుజ్జి ని పలకరించటానికి వారి స్వగృహని వెళ్లి వాళ్ళుకు ఎంతో ధైర్యాన్నిచ్చి , మీకు నేను అండగ ఉంటానని భరోసా ఇచ్చిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మొగతడకల లక్ష్మి రమణి ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీను , జి కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు ,మాజీ పశ్చిమగోదావరి జిల్లా పశుసమ్వర్ధక శాఖ చైర్మన్ పాకలపాటి గాంధీ , తూంపాటి సత్యనారాయణ , ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ వాణిజ్య సెల్ మండల అధ్యక్షుడు మహంకాళి గంగాధర్ , ద్వారకా తిరుమల గ్రామ సర్పంచ్ కుటం స్వర్ణలత , ద్వారకాతిరుమల మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,ద్వారకాతిరుమల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు , ద్వారకాతిరుమల గ్రామ బీజేపీ పార్టీ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు , ద్వారకాతిరుమల జనసేన పార్టీ అధ్యక్షులు కోటా అంజిబాబు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న రేఖం శివయ్య ను పరామర్శించిన మంత్రి మండిపల్లి




**రామాపురం జనసముద్రం న్యూస్ జనవరి 20**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం కడప టౌన్ ఐటిఐ సర్కిల్ లో నివాసముంటున్న రామాపురం మండలానికి చెందిన టిడిపి నాయకులు రేఖం బ్రదర్స్ లో రేఖం శివయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా అనారోగ్యం నుంచి కోలుకోవాలని ఆయనకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు వారి కుటుంబ సభ్యులను పేరుపేరునా పిలిచి పలకరించారు.. ఈ కార్యక్రమంలో పలువురు మండల టిడిపి నాయకులు రేఖం బ్రదర్స్ పాల్గొన్నారు..

## కటిక నేలపై కూర్చుంటున్న అంగన్వాడీ కార్యకర్తలు
## వారి పాదరక్షలు కుర్చీలుగా మార్చిన అంగన్వాడీ కార్యకర్తలు




**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జనవరి 20**

మహబూబాబాద్ ఐసిడిఎస్ కార్యాలయం ప్రతినెల ప్రాజెక్టుల మీటింగులు కొన్ని మండలాలకు నిర్వహించే కార్యక్రమం మంగళవారం నాడు సి డి పి ఓ కార్యాలయంలో ప్రాజెక్ట్ సమావేశంలో భాగంగా సుమారుగా 400 మంది పైన అంగన్వాడి కార్యకర్తలు సమావేశానికి హాజరు కాగా, వేదికను అలంకరించిన సంబంధిత మహిళ సూపర్వైజర్లు కుర్చీలలో ఆసీనులై సమావేశాన్ని నిర్వహిస్తూ , ప్రాజెక్ట్ సమావేశానికి వచ్చినటువంటి అంగన్వాడి మహిళలకు కుర్చీలు కూడా ఏర్పాటు చేయకపోవడంతో, ఆఫీసులో రాళ్ల రప్పలపై కటిక నేలపై సమావేశం సుమారుగా ఉదయం 10 గంటల నుండి మొదలుకొని పొద్దుందాక ఎండ ఉన్న చెట్ల కింద చాలీచాలని నీడతో సాయంత్రం సమయం వరకు నిర్వహించే (ప్రాజెక్టు కార్యక్రమం) అంగన్వాడీలకు కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసేటటువంటి ప్రాజెక్ట్ కొరకు అంగన్వాడి మహిళలు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కార్యక్రమం వద్దకు చేరుకోగా వేదిక పైన అమర్చిన కుర్చీలలో సూపర్వైజర్ లు ఆసీనులై కార్యక్రమాన్ని కొనసాగిస్తుండడంతో సమావేశానికి చేరుకున్న అంగన్వాడి మహిళలకు కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయక పోవడంతో వచ్చిన వారంతా ఎండలోనే నేలపైన రాళ్లరప్పల మధ్యన , ఆకాశం నుండి ఎండ బాధిస్తున్న, అంగన్వాడి మహిళలు వారి పాదరక్షణల పైన కూర్చున్న ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.

సమావేశాన్ని నిర్వహించిన సంబంధిత అధికారినిలు వారి యొక్క తోటి మహిళలకు కూర్చోవడానికి కుర్చీలు, బయో టాయిలెట్స్, త్రాగడానికి నీరు ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. సమావేశానికి వచ్చిన మహిళలలో కొందరు మోకాళ్ళ నొప్పులతో ఉన్నవారు ఇంటివద్ద నుండి మరతకుర్చీలను తెచ్చుకొని కూర్చుండడంతో, సమావేశంలో అంగన్వాడి మహిళల మధ్య కొందరు పైన ఇంకా కొందరు భూమి పైన కూర్చోవడంతో సమానత్వం కరువై తారతమ్యాలు దర్శనమిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారిక యంత్రాంగం మహిళలకు పెద్దపీట వెయ్యకపోయినా పర్వాలేదు వారి యొక్క ఆత్మ గౌరవాన్ని కించపరచకుండా కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరడం జరుగుతుంది.

## బి ఆర్ఎస్ క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ...
## తాటికొండ సీతయ్య బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు




**జనవరి 20,జనసముద్రం న్యూస్ తుంగతుర్తి**

బిఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సరం క్యాలెండర్. కాలమానిని తుంగతుర్తి పార్టీ కార్యాలయం లో ఆవిష్కరించారు

ఈ సందర్భంగా కేసీఆర్ గారి ప్రభుత్వం మళ్ళీ ఏర్పడే విధంగా కిశోర్ అన్న నాయకత్వం లో కార్యకర్తలు కలసి కట్టుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో..... జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ గుండగాని దుర్గయ్య గోపగాని రమేష్ గోపగాని శ్రీనివాస్ గోపగాని వెంకన్న అశోక్ కిరణ్ నల్లబెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## సారపాకలో ఇసుక దందాను అడ్డుకున్న అధికారులు: కలెక్టర్,ఎస్పీ సీరియస్.



**జనసముద్రం న్యూస్ జనవరి 20**
**బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక ప్రాంతంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి సారించారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ గోదావరి నదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా కఠిన చర్యలు చేపట్టారు. నదికి వెళ్లే దారులకు అడ్డంగా పోల్స్ ఏర్పాటు చేసి, ఇనుప తీగలతో కంచె వేయించారు.

బ్రిడ్జి సమీపంలో నుండి ఇసుకను తరలిస్తున్న ఇసుక దొంగల ఆటలకు చెక్ పెట్టేందుకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్తోంది. ఎస్పీ గారు స్వయంగా ఈ వ్యవహారంపై పర్యవేక్షణ చేస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యం: "ప్రజలే పోలీసులు – ప్రజలే రెవెన్యూ"అనేనినాదంతోస్థానికులుఅప్రమత్తమయ్యారు. అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు చేరవేస్తున్నారు.

టెక్నాలజీ వినియోగం: స్థానిక యువత గూగుల్ జిపిఎస్ ఫోటోలు తీస్తూ, అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతాలను ఆధారాలతో సహా పై అధికారులకు పంపిస్తున్నారు.

ఐక్య పోరాటం తో సారపాకలో ఇసుక దోపిడీని అడ్డుకుంటామని స్థానిక నాయకులు, మీడియా ప్రతినిధులు మరియు ప్రముఖులు ముక్తకంఠంతో హెచ్చరిస్తున్నారు.

బ్రిడ్జి సమీపం నుండి ప్రో క్లీన్స్ ద్వారాఇసుక తరలించటం వల్ల వంతెనలకు కూడా నష్టం జరిగే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. వంతెనల ప్రక్కనుండి ఇసుక వెహికల్స్ ప్రయాణం వల్ల యాక్సి డెంట్స్ జరిగే ప్రమాదం లేకపోలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బ్రిడ్జి సమీప నుండిఇసుకను తరలించకుండా చర్యలు తీసుకుంటున్నందుకు అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు.

## పిన్నెల్లి సోదరులను మూడు రోజులపాటు పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చిన మాచర్ల కోర్టు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జనవరి 20;**

- పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డిని పోలీస్ కస్టడీకి ఇచ్చిన కోర్టు
- ఈ నెల 20, 21, 22 తేదీల్లో పిన్నెల్లి సోదరులను విచారించనున్న పోలీసులు

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు కు చెందిన టీడీపీ నేతల జంట హత్యల కేసులో నెల్లూరు జైల్లో రిమాండ్ లో ఉన్న పిన్నెల్లి సోదరులు.జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులతో పాటు ఏ-8 వెంకట్ రెడ్డిని కూడా పోలీసులు విచారించనున్నారు. ప్రస్తుతం గుంటూరు జైల్లో రిమాండ్ లో వెంకట్ రెడ్డి ఉన్నారు.

## ఆత్మకూరులో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**జనసముద్రం న్యూస్ జనవరి 20 ,ఆత్మకూరు:**

ఆత్మకూరులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత ఆలయంలో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి విశేష నైవేద్యాలు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్, అధ్యక్షులు శ్రీరామ్ కొండయ్య ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కార్తీక్, మధుసూదన్, సురేష్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పూజా కార్యక్రమాలను ప్రముఖ పురోహితులు ఫణి శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు.

అలాగే ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో జి. లక్ష్మీనరసింహ, ఎస్సై గౌతమ్, టీడీపీ మండల



కన్వీనర్ శ్రీనివాసులు, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వెంకటనారాయణ నరసింహులు తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమం భక్తి వాతావరణంలో శాంతియుతంగా ముగిసింది.



## మధిర మునిసిపాలిటీ పరిధిలోని 11వ డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు మోదుగు బాబు ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 20**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు కానుకగా ఇచ్చేందుకు చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మధిర మునిసిపాలిటీ పరిధిలోని 11వ డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు మోదుగు బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ల ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తూ అందులో భాగంగా రాష్ట్ర వ్యాపితంగా ఉన్న మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించిన ప్రకారం ఈ రోజు 11వ డివిజన్ లో స్థానిక శాసన సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ మాజీ కౌన్సిలర్ గద్దల మాధురి, వార్డ్ ఆఫీసర్ జమీల్ పాషా, ఆర్పీలు కుడుముల కృష్ణ వేణి, గద్దల సుశీల, రెడపంగి స్వర్ణ లత మరియు 11వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు రెడపంగి కృష్ణ, పుల్లూరి వెంకటేశ్వర్లు, గద్దల బాబూ రావు, మోదుగు శ్యామ్, రెడపంగి యేసు, దుబాసి యేసు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram